# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | గురువారం • 9-2-2023 • సంపుటి:7 • సంచిక:35 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, గురువారం, తిథి: చవితి, ఉ.6.23 నుంచి రేపు ఉ.7.58 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుణి, రా. 10.27 వరకు, వర్జ్యం: ఉ.7.30-9.13 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: మ.1.55-3.20 వరకు


## ఢిల్లీ మద్యం కేసులో
# ఇద్దరు అరెస్ట్



2

## అదానీ గ్రూపు ఆస్తులన్నీ జాతీయం చేసి.. వేలం వేయాలి..!

మాజీ కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్య స్వామి



2

# చిల్లరకు కొదవ లేదు

- క్యూఆర్ కోడ్ స్కాన్‌తో ఇక నాణేలు
- 12 నగరాల్లో వెండింగ్ మెషిన్లు
- మరింత విస్తృతంగా యూపీఐ సేవలు
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్



**ముంబయి, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నాణేలు కావాలనుకునే వారి కోసం కాయిన్ వెండింగ్ మెషిన్లను తీసుకొస్తోంది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా మెషిన్ల నుంచి నాణేలను పొందొచ్చు. దేశంలోని 12 నగరాల్లో తొలుత ఈ వెండింగ్ మెషిన్లను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం వెల్లడించారు. ద్వైమాసిక పరపతి విధాన ..మిగతా 2లో

# 'పథకాల'కు ఆమోదం

- ఘనంగా ఉగాది సంబరాల నిర్వహణ
- భారీ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి
- కర్నూలులో రెండో న్యాయ విశ్వవిద్యాలయం
- తాడేపల్లి గూడెం రెవెన్యూ, పోలీస్ డివిజన్‌కు ఆమోదం
- ఏపీ మంత్రి వర్గం కీలక నిర్ణయాలు
- 70 అంశాలపై చర్చ
- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ





**అమరావతి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనికి సంబంధించిన విషయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మీడియాకు వెల్లడించారు. ఉగాదికి అందించే సంక్షేమ పథకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అజెండాలోని అన్ని అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భారీ పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి వర్గం అంగీకారం తెలిపింది. కొన్ని జిల్లాల కేంద్రాలను అర్బన్, రూరల్ మండలాలుగా విభజించేందుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, ఒంగోలు, నంద్యాల, అనంత, చిత్తూరు జిల్లా కేంద్రాలను అర్బన్, రూరల్ మండలాలుగా విభజించాలని నిర్ణయించింది. తాడేపల్లిగూడెంలో పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. వైద్యారోగ్య శాఖలో రిక్రూట్‌మెంట్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. అలాగే, కర్నూలులో రెండో న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్తగా తాడేపల్లి గూడెంలో రెవెన్యూ డివిజన్, పోలీస్ డివిజన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు డైరీ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన 106 కోట్ల మాఫీకి ఏపీ కెబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ కేబినెట్‌లో మరో కీలక నిర్ణయం ఏంటంటే.. కల్యాణమస్తుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కల్యాణమస్తు, షాదీ తోఫాను ఈనెల 10 నుంచి అమలు ..మిగతా 2లో

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

- కొందరు దేశ విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు
- అభివృద్ధిలో దూసుకుపోతున్నాం
- దేశంలో అవినీతిని నిర్మూలించాం
- కాంగ్రెస్ పాలనంతా ఉగ్రవాదం, కుంభకోణాలే
- ఈడీ కోసమే విపక్షాలు ఏకమవుతున్నాయి
- నా జీవితం దేశానికే అంకితం
- నా రక్షణ కవచాన్ని మీరు ఛేదించలేరు
- పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని మోదీ కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్రపతి దేశంలోని మహిళలు, సోదరీమణులకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. రాష్ట్రపతి దేశంలో గిరిజనులు ఉన్నతిని పెంచారని అన్నారు. 100 ఏళ్లకు ఒకసారి వచ్చే మహమ్మారి, యుద్ధం లాంటి పరిస్థితులను భారత్ తట్టుకుందని మోదీ అన్నారు. ఎన్నికల కంటే దేశంలోని 140 కోట్ల ప్రజల సామర్థ్యం, శక్తి గొప్పదని అన్నారు. సమర్థవంతంగా భారత్ సంక్షోభాల నుంచి బయటపడిందని, ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని అన్నారు. ప్రపంచం అంతా భారత్ వైపు ఎంతో ఆశగా ఎదురుచూస్తోందని అన్నారు. భారత దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉందని, రాజకీయ అస్థిరత లేదని ..మిగతా 2లో

## రాహుల్ గాంధీపై చర్యలకు బీజేపీ డిమాండ్..!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై బీజేపీ మండిపడింది. ఆ అభ్యంతరకర వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరింది. మంగళవారం జరిగిన ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన బీజేపీ.. బుధవారం సభ మొదలు కాగానే రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల ..మిగతా 2లో

# సీఎం జగన్ అభివృద్ధిని ఆపేసి రాష్ట్రాన్ని చంపేశారు

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- లోకేశ్ చేతిలో మైకు లాక్కునేందుకు పోలీసుల యత్నం
- పాదయాత్రలో ఉద్రిక్తత



**చిత్తూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్ర ఏపీలోని చిత్తూరు జిల్లాలో కొనసాగుతోంది. 13వ రోజు పాదయాత్రను ప్రారంభించే ముందు లోకేశ్ బీసీ నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో వైసీపీ ..మిగతా 2లో

# ఎటుచూసినా శవాల గుట్టలే

- భూకంప మృతులు 11వేలకు పైనే
- 435 సార్లు తీవ్ర ప్రకంపనలు..
- ప్రకృతి ప్రకోపానికి తుర్కియే, సిరియా విలవిల



**అంకారా, ఫిబ్రవరి 8:** ప్రకృతి పెను బీభత్సానికి తుర్కియే, సిరియా దేశాలు చిగురుటాకుల్లా వణికిపోతున్నాయి. భూ ప్రకంపనలతో రెండు దేశాలు కకావికలమవుతున్నాయి. భూకంపం సృష్టించిన విలయంతో అక్కడ హృదయవిదారక దృశ్యాలు కొనసాగుతున్నాయి. వేలాదిగా భవనాలు కుప్పకూలి సమాధులను తలపిస్తుండటంతో ఆ శిథిలాల నుంచి మృతదేహాల్ని వెలికి తీసేందుకు సహాయక బృందాలు అహర్నిశలు శ్రమిస్తున్నాయి.ఈ ప్రకృతి విలయంలో మృతుల సంఖ్య రోజురోజుకీ భారీగా పెరుగుతోంది. ఇప్పటికే దాదాపు 11వేల మందికి పైగా మృత్యువాతపడినట్టు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, గత దశాబ్ద కాలంలో సంభవించిన భూప్రళయాల్లో ఇంత భారీగా మరణాలు నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఒక్క తుర్కియేలోనే 8,754మంది ప్రాణాలు కోల్పోయినట్టు ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ ప్రకటించగా.. సిరియాలో మొత్తంగా 2470 మంది ఈ ప్రకృతి ప్రకోపానికి బలైపోయారు. మొత్తంగా ఇప్పటివరకు 11,224 మంది మృతిచెందారు. మరోవైపు, గాయపడిన వారి సంఖ్య వేల సంఖ్యల్లోనే ఉంది. వేలాదిగా కుప్పకూలిపోయిన ..మిగతా 2లో

## భారత్‌పైనా స్పై బెలూన్‌తో చైనా నిఘా


సంచల విషయాలు వెల్లడించిన అమెరికా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** డ్రాగన్ కంట్రీ చైనా అక్రమంగా ఇతర దేశాలపై గూఢచర్యం చేస్తోంది. ఇటీవల అమెరికా గగనతలంలో స్పై బెలూన్ విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని అమెరికా వాయుసేన జెట్ ఫైటర్లతో కూల్చేసింది. బెలూన్ శకలాలను సేకరిస్తోంది. బెలూన్‌లో ఏ పరికరాలు ఉన్నాయి, ఏ ..మిగతా 2లో

## 'సమగ్ర సర్వే'లో
# మనమే ముందంజ


- ఏడాది చివరికి సర్వే ప్రక్రియ పూర్తవ్వాలి
- ఇప్పటి వరకు 2000 గ్రామాల్లో సర్వే పూర్తి
- శాశ్వత భూహక్కు పత్రాల జారీ
- జగనన్న భూహక్కు-భూరక్షపై ఏపీ కేబినెట్ సబ్ కమిటీ భేటీ



**అమరావతి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** జగనన్న భూహక్కు-భూరక్ష పథకంపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన బుధవారం భేటీ అయింది. సబ్ కమిటీలోని ..మిగతా 2లో

# అమరావతే రాజధాని

- విభజన చట్టం ప్రకారం నోటిఫై చేశారు
- పార్లమెంట్‌లో స్పష్టం చేసిన కేంద్రం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** విభజన చట్టం ప్రకారమే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని 2015లో ఏపీ ప్రభుత్వం నోటిఫై చేసిందని కేంద్రం తెలిపింది. బుధవారం వైసీనపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. విభజన చట్టంలోని సెక్షన్ 5, 6 ప్రకారం రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు సంబంధించిన విషయంపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందని.. ఈ కమిటీ ఇచ్చిన సూచనలు, సలహాలు, నివేదికలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగా.. దాన్ని పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి రాజధానిగా అమరావతినే ఎంపిక చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజినల్ ..మిగతా 2లో

## బెజవాడలో కొత్త తరహా మోసం

- ఫిల్మ్ రేటింగ్ పేరుతో ఎర
- అత్యాశతో లక్షలు పెట్టుబడి పెట్టిన మహిళ మిస్సింగ్
- ఆత్మహత్యకు పాల్పడిందా అనే అనుమానం

2



## అది ఫోన్ ట్యాపింగ్ కాదు..
# రికార్డింగ్ మాత్రమే!

కోటంరెడ్డి స్నేహితుడు రామశివారెడ్డి స్పష్టీకరణ



**అమరావతి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ వైసీపీ రెబెల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేసిన వ్యాఖలు ఏపీ రాజకీయాల్లో దుమారం రేపిన సంగతి తెలిసిందే. తన మిత్రుడు రామశివారెడ్డికి చేసిన ఫోన్ ట్యాప్ చేశారంటూ ఆయన మీడియా ముఖంగా ఆధారాలను కూడా చూపించారు. ఈ నేపథ్యంలో రామశివారెడ్డి స్పందించారు. తన వెనుక ఎవరూ లేరని, రాష్ట్ర ప్రభుత్వం దోషిగా నిలబడడం ఇష్టం ..మిగతా 2లో

## అన్నింటికీ తెగించిన వాళ్లే నాతో ఉన్నారు

ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** ఫోన్ ట్యాపింగ్‌పై దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోం శాఖకు లేఖ రాసినట్లు వైసీపీ తిరుగుబాటు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అపాయింట్‌మెంట్ దొరకగానే నేరుగా వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపిస్తే మంత్రులు, వైకాపా నేతలు తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. తనకు ఇంకా బెదిరింపులు వస్తున్నాయని చెప్పారు. అన్నింటికీ తెగించిన వాళ్లే తనతో ఉన్నారని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికేసులైనా పెట్టుకోవచ్చని.. అవి తమకు కొత్త కాదన్నారు. దేనికైనా సిద్ధమని చెప్పారు. ప్రజాస్వామ్యయుతంగా. ..మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

ఎవరి ఫోన్ అయినా ట్యాపింగ్ చేసే అధికారం లేదు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**అమరావతి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయాయి. ఫోన్ ట్యాపింగ్ లాంటిది లేదని అంటూనే.. ..మిగతా 2లో

## మంచిమాట

గతం తవ్వకండి.
వర్తమానంలో పనిచేస్తూ
భవిష్యత్తు నిర్మించండి.

శుభోదయం

# ఢిల్లీ మద్యం కేసులో ఇద్దరు అరెస్ట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఢిల్లీ మద్యం కేసు వ్యవహారంలో మరో ఇద్దరు అరెస్టయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాజీ ఛార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) గోరంట్ల బుచ్చిబాబును సీబీఐ అరెస్ట్ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో బుచ్చిబాబు పాత్ర ఉందని.. హైదరాబాద్‌కు చెందిన పలు సంస్థలకు లబ్ధి చేకూరేలా వ్యవహరించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా మంగళవారం రాత్రి ఢిల్లీలో బుచ్చిబాబును సీబీఐ అధికారులు ప్రశ్నించారు. విచారణ తర్వాత ఆయన్ను అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపిన అధికారులు.. బుధవారం ఉదయం అరెస్ట్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వైద్య పరీక్షల అనంతరం బుచ్చిబాబును రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. అలాగే.. మద్యం విధానంలో మార్పులకు కీలకపాత్ర వహించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న గౌతమ్ మల్హోత్రాను ఈడీ అదు పులోకి తీసుకుంది. బుధవారం ఆయనను సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో ఈడీ అధికారులు హాజరుపరచనున్నారు. గత రాత్రే మల్హోత్రాను కస్టడీలోకి తీసుకోగా.. ఈరోజు ఉదయం అరెస్ట్ చేసినట్లు ఈడీ అధికారికంగా ప్రకటిం చింది. గౌతమ్ మల్హోత్రాకు మద్యం వ్యాపారులతో సన్నిహిత వ్యాపార సం బంధాలు ఉన్నట్లు పలు ఆధారాలు లభ్యమయ్యాయని పేర్కొంది. ఓ రాజ కీయ పార్టీకి చెందిన పలువురు నేతలతో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఆరో పణలు కూడా ఉన్నాయని తెలిపింది. మద్యం విధానం రూపకల్పన సమ యంలో వ్యాపార లావాదేవీలు జరపడంతో పాటు.. రాజకీయ పార్టీకి చెందిన వారితో కలిసి ఆర్థిక లావాదేవీల్లో భాగస్వామ్యం ఉన్నట్లు ఈడీ పేర్కొంది.

## అదానీ గ్రూపు ఆస్తులన్నీ జాతీయం చేసి.. వేలం వేయాలి..!

చెన్నై, ఫిబ్రవరి 8: అమెరికా పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో అదానీ గ్రూపు షేర్లు తీవ్ర ఒడుదొడుకులకు గురయ్యాయి. ఈ కుంభకోణంపై దర్యాప్తు చేయాలని అటు పార్లమెంటులోనూ విపక్ష పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. ఈ క్రమంలో అదానీ వ్యవహారంపై కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. అదానీ గ్రూపు ఆస్తులను కేంద్ర ప్రభుత్వం జాతీయం చేసి.. వాటిని వేలం వేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తాజాగా పీటీఐ వార్త సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన.. అదానీ వ్యవహారం, కేంద్ర బడ్జెట్, ముషారఫ్ మరణంపై సానుభూతి వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. 'అదానీ గ్రూపు ఆస్తులన్నీ జాతీయం చేసి వాటిని వేలం వేయాలి. వచ్చిన నగదును ఇందులో నష్టపోయిన వారికి సహాయంగా అందజేయాలి. అదానీతో ఒప్పందాలు లేవని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, అందులో అదానీతో ఒప్పందాలు ఉన్న వ్యక్తుల గురించి నాకు తెలుసు. అయినా కాంగ్రెస్‌ను పట్టించుకోను. బీజేపీ పవిత్రతను నిరూపించుకోవాలని కోరుకుంటున్నా. ప్రధాని మోదీ ఏదో దాచిపెడుతున్నారని ప్రజల్లో ఒక భావన ఉంది. దానిపై స్పష్టతనిచ్చే బాధ్యత ప్రభుత్వానిదే' అని సుబ్రహ్మణ్యస్వామి పేర్కొన్నారు.

### నిర్మలమ్మది బోగస్ బడ్జెట్..

నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేట్టినప్పటి నుంచి ఆమెపై విమర్శలు చేస్తున్న సుబ్రహ్మణ్యస్వామి.. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ఓ బోగస్ అని మండిపడ్డారు. 'కొన్నేళ్లుగా దేశ వృద్ధి రేటు 3 నుంచి 4 శాతం మాత్రమే ఉంటోంది. కానీ, వచ్చే ఏడాదికి 6.5 శాతం వృద్ధి రేటు ఉంటుందని చెప్పారు. 2019 నుంచి లేనిది ఇప్పుడెలా సాధ్యం..? వ్యవసాయం, పరిశ్రమలకు అందులో ప్రాధాన్యతే లేదు. ప్రభుత్వానికి ఎటువంటి వ్యూహం లేదని బడ్జెట్‌లో స్పష్టంగా తెలుస్తోంది' అని తాజా బడ్జెట్‌పై సుబ్రహ్మణ్యస్వామి మండిపడ్డారు. వీటితోపాటు మద్రాస్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ విక్టోరియా గౌరీని నియమించడాన్ని సమర్థించిన ఆయన.. ఆమెపై వచ్చిన విమర్శలు దురుద్దేశంతో కూడుకున్నవని అన్నారు.

# భారత్‌పైనా స్పై బెలూన్‌తో చైనా నిఘా

(మొదటిపేజీ తరువాయి)

ఉపగ్రహంతో అనుసంధానం అయి ఉంది.. ఎలాంటి సమాచారాన్ని సేకరించింది.. బెలూన్‌లో ఉన్న పరికరాలకు సంబంధించి సప్లై చైన్స్ వివరాలను కూడా అమెరికా సేకరించే పనిలో ఉంది. 11 కిలోమీటర్ల వ్యవధిలో పడిన బెలూన్ శకలాలను వెలికితీస్తోంది అమెరికా.ఇదిలా ఉంటే చైనా ఒక్క అమెరికా మీదనే కాకుండా స్పై బెలూన్ల ద్వారా భారత్, జపాన్, వియత్నాం, తైవాన్, ఫిలిప్పీన్స్‌లోని సైన్యం కదలికలపై నిఘా పెట్టినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అమెరికా, ఇండియాతో పాటు దాని మిత్రదేశాలకు ఈ సమాచారాన్ని పంచుకుంది. అమెరికా డిప్యూటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ వెండి షెర్మాన్ 40 దేశాల రాయబార కార్యాలయాలతో సమాచారాన్ని పంచుకున్నారు. హైనాన్ ప్రావిన్స్‌లో చైనా సైన్యం ఒక బేస్ ఏర్పాటు చేసుకుని ఈ స్పై బెలూన్ల ద్వారా నిఘా పెడుతున్నారని చెప్పారు.చైనాకు వ్యూహాత్మకంగా చెక్ పెట్టాలని చూస్తున్న జపాన్, ఇండియా, వియత్నాం, తైవాన్, ఫిలిప్పీన్స్ దేశాల సైనిక సమాచారాన్ని నిఘా బెలూన్లు సేకరించాయని వాషింగ్టన్ పోస్ట్ మంగళవారం తెలిపింది. గత కొంత కాలంగా హవాయి, ఫ్లోరిడా, టెక్సాస్, గ్వామ్ మీదుగా కనీసం నాలుగు బెలూన్లను గుర్తించారు. ఇదిలా ఉంటే అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్, చైనా రక్షణ మంత్రితో మాట్లాడాలని ప్రయత్నించినా.. చైనా నుంచి స్పందన లేదు.

# బెజవాడలో కొత్త తరహా మోసం

అమరావతి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): మోసాలు, దారుణాలు పెరిగిపోతున్నాయి. డబ్బుల కోసం కొంతమంది కేటుగాళ్ళు ఏం చేయడానికైనా, ఎవరిని ఎంత మోసం చేయడానికైనా వెనుకాడడం లేదు. బెజవాడ పట్టణంలో మరో కొత్త తరహా మోసం వెలుగులోకి వచ్చింది. ఫిల్మ్ రేటింగ్ పేరుతో విజయవాడ నగరంలో అమాయకులను టార్గెట్‌గా చేసుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు. ఆన్‌లైన్‌లో ఫిల్మ్ రేటింగ్ ద్వారా లక్షల రుపాయలు లాభాలంటూ ఫేక్ ప్రకటనలతో నమ్మిన వారిని బురిడీ కొట్టిస్తున్నారు. అబద్ధపు ప్రకటనలతో మోసపోతున్న భాదితులు నిలువునా మోసపోతున్నారు. ఇలాంటి మాయగాళ్ల వలలో చిక్కుకుపోయిన ఓ ఇల్లాలు మిస్సైన ఘటన కలకలం రేపుతోంది. ఫిల్మ్ రేటింగ్ పేరుతో లక్షల రూపాయలు చెల్లించిన మహిళ ఇంట్లో వారికి సమాధానం చెప్పలేక.. బలవనర్మణానికి పాల్పడినట్టుగా కుటుంబ సభ్యులు, పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వాషింగ్టన్ ఫిల్మ్ స్క్వేర్ పేరుతో వెలిసిన సదరు కంపెనీకి విజయవాడకు చెందిన హిమబిందు అనే మహిళ రెండు దఫాలుగా తన భర్తకు తెలియకుండా 7 లక్షల రూపాయలు ఇచ్చింది. మొదటి సారి డబ్బుచెలిస్తే విషయం తెలిసిన హిమబిందు భర్త అడ్డుకున్నాడు.. దాంతో అతనికి తెలియకుండా ఆ తర్వాత సదరు కంపెనీ వారికి 7లక్షలు ముట్టజెప్పింది. తనడబ్బును తిరిగి ఇవ్వాలని కోరగా కంపెనీ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన మహిళ భర్తకు, కుటుంబ సభ్యులకు మోహం చూపించలేక ఇంటి నుండి వెళ్లిపోయింది. భర్త ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ పేట పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.పోలీసు విచారణలో భాగంగా సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించారు పోలీసులు. కృష్ణ బ్యారేజ్ వరకు సీసీటీవీలో హిమబిందు కదలికలు ఉన్నట్టుగా పోలీసులు నిర్ధారించారు. అయితే ఆ తర్వాత ఫుటేజ్‌లో ఆమె కనిపించలేదు. హిమబిందు కృష్ణా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# 'పథకాల'కు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

చేయనున్నట్లు చెప్పారు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్. వైఎస్సార్ లా నేస్తం, వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కల్యాణ మస్తులను మంత్రి వర్గం ఆమోదించింది. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలకు ఆమోదం తెలిపింది.

కర్నూలు జిల్లా డోన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బోధనా సిబ్బంది నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నెల రైతులకు ఇన్పుట్ సబ్సిడీ చెల్లింపునకు కూడా ఆమోదం లభించింది. ఈ నెల 28న జగనన్న విద్యాదీవెన చెల్లింపునకు కేబినెట్ ఆమోదం. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, విశాఖలో టెక్ పార్క్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం లభించింది. అటు, నెల్లూరు బ్యారేజ్‌ను నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి బ్యారేజ్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది కేబినెట్. బందరు పోర్టుకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ. 3940 కోట్ల రుణం తీసుకునేందుకు మంత్రివర్గం అంగీకారం తెలియజేసింది. 9.75 శాతం వడ్డీతో రూ. 3940 కోట్ల రుణం తీసుకోనుంది. రామాయపట్నం పోర్టులో 2 క్యాపిటివ్ బెర్త్‌ల నిర్మాణానికి ఆమోదం. లీగల్ సెల్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం లభించింది. పంప్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులకు ఆమోదం లభించినట్టుగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ వెల్లడించారు.

భారీ పరిశ్రమలకు ఆమోదం..

స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు ప్రతిపాదనలను కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపారు. సుమారు రూ.లక్షా 45 వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2 విడతల్లో మొత్తంగా రూ.1.10 లక్షల కోట్లతో న్యూఎనర్జీ పార్క్.. 1000 మెగావాట్ల చొప్పున విండ్, సోలార్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద న్యూ ఎనర్జీ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి విడతలో రూ.55 వేల కోట్లు, రెండో విడతలో రూ.55వేల కోట్లు పెట్టుబడికి అంగీకారం తెలిపింది. మొత్తంగా రూ.1,10,000 కోట్ల పెట్టుబడిని ప్రభుత్వం పెట్టనుంది. ఫేజ్ వన్‌లో 30 వేల మందికి, ఫేజ్ టూలో 31వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. నాలుగు విడతల్లో మొత్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. అలాగే వైజాగ్ టెక్ పార్కుకు 60 ఎకరాలు కేటాయించడంతో పాటు, వంద మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త పాలసీలో భాగంగా పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. గ్రానైట్ కంపెనీలకు విద్యుత్ రాయితీలకు అంగీకారం తెలిపిన కేబినెట్ యూనిట్‌కు రూ. 2 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ప్రధానంగా 70 అజెండా అంశాలపై క్యాబినెట్ చర్చించింది.

ఆసక్తికర సన్నివేశం

ఏపీ కేబినెట్ భేటీలో ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. మంత్రులు బొత్స సత్యనారాయణ, విడదల రజినీని మెచ్చుకున్నారు సీఎం జగన్. విద్యాశాఖ, వైద్యారోగ్యశాఖ పనితీరు బాగుందన్నారు. దాంతో, సివిల్ సప్లై కూడా బాగానే పనిచేస్తోంది సార్ అంటూ మంత్రి కారుమూరి అనడంతో అయితే, మిమ్మల్ని కూడా అభినందించాలా అంటూ చమత్కరించారు సీఎం జగన్.

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

పైగా నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం ఉందని చెప్పారు. విమర్శలను పట్టించుకోం అని.. సమయానుకూలంగా దేశానికి ఏం కావాలో అది చేసుకుంటూ పోతాం అని ప్రధాని స్పష్టం చేశారు. దేశంలో అవినీతిని నిర్మూలించాం. భారత్ ఈ క్షణం కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూసిందని.. కోవిడ్‌ను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంది.. చాలా దేశాలను నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వేధిస్తున్నాయి.. ప్రపంచంలో 5వ ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవించింది.. ఇది దేశం గర్వించదగిన విషయం అని అన్నారు. దేశవ్యాప్తంగా అందరికీ ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించామని.. 150 దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ చేశామని ప్రధాని సభలో ప్రకటించారు. డిజిటల్ ఇండియాను చూసి ప్రపంచదేశాలు ఆశ్చర్యపోతున్నాయని.. వ్యాక్సిన్ సర్టిఫికేట్స్ కూడా క్షణాల్లో వచ్చేస్తున్నాయని.. కానీ కొందరు మాత్రం నిరాశతో ఉన్నారని విమర్శించారు. దేశంలో 90 వేల స్టార్టప్స్ పనిచేస్తున్నాయి, మొబైళ్ల తయారీలో దేశం రెండోస్థానంలో ఉంది, ఇంధనం వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉందని తెలిపారు. ప్రపంచ అభివృద్ధితో పాటు భారతదేశం తన అభివృద్ధిని కూడా చూసుకుంటోందని, ఇది చూసి కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. దేశీయ వైమానిక రవాణాలో భారత్ మూడో స్థానంలో ఉందని, అన్ని క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చూపిస్తున్నారని కొనియాడారు. భారత్ లోని ప్రతి రంగంలోనూ, ప్రతి ఆలోచనలోనూ, పెద్ద ఎత్తున ఆశాభావం కనిపిస్తోందని, మెడికల్, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సుల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఇదంతా చూసి కొంతమంది నిరాశలో కూరుకుపోయారని విమర్శించారు.

ఆ దశాబ్దాన్ని కోల్పోయాం..

ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై ప్రధాని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ''2004 నుంచి 2014 మధ్య యూపీఏ హయాంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉగ్రవాదులు చెలరేగిపోయారు. అంతటా హింసే కన్పించింది. అవినీతి, ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో కన్పించింది. వారి హయాంలో జరిగిన కామన్వెల్త్ ఆటల కుంభకోణంతో దేశం పరువుపోయింది. కాంగ్రెస్ ప్రతి అవకాశాన్ని సంక్షోభంగా మార్చేసింది. ఆ దశాబ్ద కాలాన్ని మనం కోల్పోయాం'' అంటూ ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఉత్థాన పతనాలపై హార్వర్డ్ వర్శిటీలోనూ పరిశోధన జరిగిందన్నారు.

విపక్షాలను ఏకం చేస్తున్నది ఈడీనే..

గత 9 ఏళ్లుగా విపక్ష నేతలు ఆలోచన లేకుండా ఆరోపణలే చేస్తున్నారని మోదీ దుయ్యబట్టారు. ఆర్బీఐ, ఈసీ, సైన్యంపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిర్మాణాత్మక విమర్శలను తాము స్వాగతిస్తామన్నారు. ''నేడు విపక్ష నేతలు ఏకమవుతున్నది దేశం కోసం కాదు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వల్లే ఒక్కటవుతున్నారు. విపక్షాలను ఈడీ ఏకం చేస్తోంది'' అని ప్రధాని విమర్శించారు.

**టీవీ ప్రచారాలతో మోదీపై భరోసా రాలేదు..**

''మా హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశ ప్రజలు మోదీపై భరోసా ఉంచారు. అంతేగానీ, టీవీ ప్రచారాల వల్ల కాదు. దేశ ఉజ్వల భవిష్యత్తు కోసమే మోదీపై ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. వారి నమ్మకమే నాకు సురక్షా కవచం. ఆ రక్షా కవచాన్ని ఎవరూ ఛేదించలేరు. విపక్షాల అవాస్తవాలను ప్రజలు నమ్మరు. కేంద్ర ప్రభుత్వాల ద్వారా లబ్ధి పొందే ప్రజలకు నిజానిజాలేంటో తెలుసు. 2030 దశాబ్దం.. భారత దశాబ్దంగా నిలుస్తుంది. భారత్.. ప్రజాస్వామ్య మాతృభూమి. ప్రజాస్వామ్య బలోపేతం కోసం చిత్తశుద్ధితో కృషి జరగాలి'' అని వెల్లడించారు.

# సీఎం జగన్ అభివృద్ధిని ఆపేసి రాష్ట్రాన్ని చంపేశారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాలను ఎండగట్టారు.ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని ఆపేసి రాష్ట్రాన్ని చంపేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. చిత్తూరు నియోజకవర్గం దిగువమాసపల్లి నుంచి 13వ రోజు లోకేశ్ పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు బీసీ నేతలతో, లోకేశ్ సమావేశమయ్యారు. టీడీపీ హయాంలో బీసీల కోసం నిర్వహించిన పలు సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను లోకేశ్ గుర్తు చేశారు.సీమ జిల్లాల నుంచి వలసలు ఎక్కువయ్యాయని నారా లోకేశ్ అన్నారు. అధికారంలోకి రాగానే కార్పొరేషన్లకు నిధులు కేటాయించి బీసీలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించరాని దుయ్యబట్టారు. 90 శాతం పూర్తైన బీసీ భవనాల నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ప్రభుత్వ సలహదారుల్లో 70 శాతం సొంత సామాజిక వర్గానికి చెందిన వారినే నియామించరాని ఆరోపించారు.పాడిరైతుల గురించి మాట్లాడితే పేటియం బ్యాచ్ ట్రోలింగ్ చేస్తోందని నారా లోకేశ్ దుయ్యబట్టారు. రైతులకు డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధికి.. ఆదరణ పథకం కింద మొదటి విడతలో రూ. 1000 కోట్లు ఖర్చు చేశామన్నారు. రెండో విడత కోసం సామాగ్రి కొనుగోలు చేసి పంపిణి మొదలయ్యే సరికి ఎన్నికల నియామవళి వచ్చిందని తెలిపారు.

లోకేశ్ చేతిలో మైక్ లాక్కునేందుకు పోలీసుల యత్నం..

నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా ఎన్ఆర్‌పేట ఎన్టీఆర్ కూడలిలో సభ నిర్వహణకు అనుమతి లేదంటూ లోకేశ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. జీవో-1 ప్రకారం రోడ్లపై సమావేశానికి అనుమతి లేదని చెప్పడంతో టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అనంతరం ఎన్టీఆర్ కూడలిలోనే తనను కలవడానికి వచ్చిన ప్రజల్ని ఉద్దేశించి లోకేశ్ మాట్లాడారు. 'సభ పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ పెట్టాలి. తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకోవాలా?' అని పోలీసులను ప్రశ్నించారు. ఈ క్రమంలో లోకేశ్ చేతిలో మైకు లాక్కోవడానికి పోలీసులు యత్నించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. లోకేశ్ పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని, నిబంధనల పేరుతో వేధిస్తున్నారని టీడీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 'సమగ్ర సర్వే'లో మనమే ముందంజ

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులుగా ఉన్న మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావుతో కలిసి జగన్న భూరక్ష-భూహక్కు పథకం ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... దేశంలో సమగ్ర సర్వే ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రమే ముందంజలో ఉందని, ఈ ఏడాది చివరి నాటికి సర్వే ప్రక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. జగనన్న భూహక్కు-భూరక్ష కార్యక్రమంలో భాగంగా 2023 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని మొత్తం 17,461 గ్రామాల్లో సమగ్ర సర్వే పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కోరారు. బ్రిటీష్ పాలన తరువాత రాష్ట్రం అంతా కూడా ఒకేసారి నిర్దిష్టమైన విధానంతో జరుగుతున్న ఈ సర్వేలో ఎటువంటి అలసత్వం సహించేది లేదని అన్నారు. సీఎం వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇప్పటి వరకు దాదాపు రెండు వేల గ్రామాల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేసి, శాశ్వత భూహక్కు పత్రాలను కూడా ప్రభుత్వం జారీ చేసిందన్నారు.ఇప్పటి వరకు 4.3 లక్షల సబ్ డివిజన్ లలో సుమారు 2 లక్షల మ్యూటేషన్ లను పరిష్కరించామని తెలిపారు. ఈ ఏడాది మే నెల నాటికి 6వేల గ్రామాలు, ఆగస్టు నెల నాటికి 9వేల గ్రామాలు, అక్టోబర్ నాటికి 13వేల గ్రామాలు, డిసెంబర్ నాటికి మొత్తం 17,461 గ్రామాలకు భూహక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఇప్పటి వరకు 5264 గ్రామాల్లో డ్రోన్ ద్వారా చిత్రాలను రికార్డు చేయడం జరిగిందని, జూన్ 2023 నాటికి 4006 గ్రామాలకు ఓఆర్ఐ మ్యాప్లను సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే 3191 గ్రామాలకు గ్రౌండ్ ట్రూతింగ్, 2464 గ్రామాలకు గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తి చేశారని, మిగిలిన ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని కోరారు.

ఇప్పటికే సమగ్ర సర్వేలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామకంఠం భూముల్లో నివాసితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు. సమావేశంలో సీపీఎల్ఏ జి.సాయిప్రసాద్, సర్వే అండ్ సెటిల్మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పోరేషన్ చైర్మన్ సౌరబ్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతే రాజధాని

(మొదటిపేజీ తరువాయి)

డెవలప్‌మెంట్ అథారిటీని (ఏపీసీఆర్డీఏ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకొచ్చినట్లుగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పార్లమెంట్‌కు వివరించింది. ఇదే సందర్భంలో 2020లో ఏపీసీఆర్‌డీఏను రద్దు చేసినట్టుగా, మూడు రాజధానుల ప్రతిపాదనలు తీసుకొస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. అనంతరం ఆ బిల్లును వెనక్కి తీసుకుంటూ ఏపీసీఆర్‌డీఏ చట్టాన్ని కొనసాగింపుగా మరొక బిల్లును ముందుకు తీసుకొచ్చినట్లుగా కేంద్ర ప్రభుత్వం వివరించింది. రాజధానికి సంబంధించిన అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం చెప్పిందా? అనే ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది కాబట్టి దీనికి సంబంధించి ఇంతకుమించి చెప్పడానికి ఏమీ లేదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ అంశం కోర్టులో ఉందని పేర్కొంది. దీనిపై మాట్లాడటం సబ్ జ్యుడిస్ అవుతుందని లిఖిత పూర్వక జవాబు ఇచ్చింది.

# చిల్లరకు కొదవ లేదు

(మొదటిపేజీ తరువాయి)

సమీక్ష నిర్ణయాల్లో భాగంగా ఈ విషయం వెల్లడించారు.ప్రస్తుతం నగదును తీసుకునేందుకు ఏ విధంగానైతే ఏటీఎంలు అందుబాటులో ఉన్నాయో.. నోట్లకు బదులు నాణేలు కావాలనుకునేవారికి ఈ కాయిన్ వెండింగ్ మెషిన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ మెషిన్లలో స్క్రీన్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కావాల్సిన నాణేలను పొందొచ్చు. యూపీఐ ద్వారా బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును చెల్లించి నాణేలు పొందొచ్చు. తొలుత పైలట్ ప్రాజెక్టుగా ఈ క్యూసీవీఎంలను (క్యూఆర్ కోడ్‌బేస్డ్ కాయిన్ వెండింగ్ మెషిన్) 12 నగరాల్లోని 19 చోట్ల ఏర్పాటు చేస్తారు. రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వంటి ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచుతారు. ఫలితాల ఆధారంగా క్యూసీవీఎంల ద్వారా నాణేలను అందుబాటులో ఉంచేలా బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేస్తామని ఆర్బీఐ పేర్కొంది.

**ఆ దేశాల వారికీ యూపీఐ సేవలు**

యూపీఐ సేవలను మరింత విస్తృతం చేస్తూ ఆర్బీఐ మరో నిర్ణయం తీసుకుంది. జీ20 దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు ఎంపిక చేసిన విమానాశ్రయాల్లో చెల్లింపులు చేసేందుకు యూపీఐ సేవలను అందించనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. 2022 డిసెంబర్ 1 నుంచి జీ20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న సంగతి తెలిసిందే. 2023 నవంబర్ 30 వరకు అధ్యక్ష స్థానంలో కొనసాగనుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ ఈ సదుపాయం కల్పించింది.

**బ్యాంకింగ్ వ్యవస్థపై ఒక్క కేసుతో ప్రభావం ఉండదు: ఆర్బీఐ**

అదానీ గ్రూప్ కంపెనీలకు భారతీయ బ్యాంకులు ఇచ్చిన రుణాలు స్వల్పమేనని ఆర్బీఐ తెలిపింది. అయినా ఒక్క కేసు వల్ల మన బ్యాంకింగ్ వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండబోదని పేర్కొంది. అదానీ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్న వేళ ఆర్బీఐ దీనిపై స్పందించింది. అదానీ గ్రూపునకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులకు ఏవైనా ఆదేశాలు ఇచ్చారా అన్న ప్రశ్నకు డిప్యూటీ గవర్నర్ ఎంకే జైన్ సమాధానమిస్తూ.. కంపెనీల ఆస్తులు, నిధుల లభ్యత, కంపెనీ ప్రాజెక్టులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు నిధులు ఇస్తాయే గానీ, మార్కెట్ విలువను బట్టి కాదని పేర్కొన్నారు. అయినా బ్యాంకింగ్ వ్యవస్థ చాలా బలంగా ఉందని, ఒక్క సంఘటన వల్ల వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండబోదని గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీపై చర్యలకు బీజేపీ డిమాండ్..!

(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రితో పాటు బీజేపీ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.'కాంగ్రెస్ నేత కొన్ని వ్యాఖ్యలు చేశారు. అవి అత్యంత అభ్యంతరకర, నిరాధార ఆరోపణలు. వాటిని తొలగించడంతోపాటు ఆయనపై చర్యలు తీసుకోవాలి' అని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. దీనిపై సభాహక్కుల తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. ఎవరైనా ఆరోపణలు చేయాలనుకుంటే ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

# ఎటుచూసినా శవాల గుట్టలే

(మొదటిపేజీ తరువాయి)

భవనాల శిథిలాలను తొలగిస్తుండటంతో ఏ రాయిని కదిపినా దాని కింద ప్రాణంలేని దేహాలే కనబడుతున్న దృశ్యాలు యావత్ ప్రపంచాన్ని కలిచివేస్తున్నాయి. మరోవైపు, శిథిలాల కింద ఊపిరాడక ప్రాణం కోసం పోరాడుతున్న పలువురు చిన్నారుల్ని గుర్తిస్తున్న సహాయక బృందాలు వారిని జాగ్రత్తగా బయటకు తీసి ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. బహుళ అంతస్తుల భవనాల శిథిలాల కింద కుటుంబాలకు కుటుంబాలే విగత జీవులై పడి ఉన్న దృశ్యాలు హృదయాలను మెలిపెడుతున్నాయి. ఇప్పటివరకు భూమి మొత్తం 435 సార్లు తీవ్రంగా కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం సంభవించి 2 రోజులు అవుతున్నా.. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతుండటం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. వేల సంఖ్యలో భవనాలు కూలిపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రకృతి విపత్తులో 20,000 మందికి పైగా మరణించి ఉంటారన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు కునుకు లేకుండా చేస్తున్నాయి. వరస ప్రకంపనలు, గడ్డకట్టే చలి సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నాయి. రాత్రిళ్లు సైతం టార్చ్‌లైట్ల వెలుగులో సహాయక చర్యలు సాగిస్తూనే ఉన్నారు. చిమ్మచీకటి, ఆహారం లేక, తీవ్రమైన చలికి పెద్దవాళ్లే ప్రాణాలు కోల్పోతుండగా.. పసిపిల్లలను రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటకు తీస్తున్నారు.

# అన్నింటికీ తెగించిన వాళ్లే నాతో ఉన్నారు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగబద్ధంగా పోరాడతామన్నారు. ''నేను ఆరోపణలు చేస్తే మీరు కూడా సరైన పద్ధతిలో మాట్లాడాలి. నాపై శాపనార్థాలు, విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రోడ్లు, వాటర్ వర్క్స్‌పై మాట్లాడితే తప్పా? కాంట్రాక్టర్ పనులు ఆపేస్తే ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి వచ్చింది. సగంలో పనులు ఆగిపోయాయి.. కేవలం రూ.10 కోట్లు విడుదల చేస్తే సరిపోతుంది. రోడ్లు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. పొట్టేపాలెం బ్రిడ్జి వద్ద రోడ్డు సమస్యను సీఎంకు నేరుగా చూపించా. ప్రభుత్వం నిధుల విడుదల చేసి కాంట్రాక్టర్కు సూచనలు చేస్తే బాగుంటుంది. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, రోడ్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 17న జిల్లా కలెక్టరేట్, 25న ఆర్అండ్‌బీ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం'' అని కోటంరెడ్డి తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

అసలు ట్యాపింగ్ చేస్తే వచ్చిన నష్టం ఏంటి? అంటూ కొందరు నేతలు ప్రశ్నించడం కూడా చర్చగా మారిపోయింది. అయితే, ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. ఈ వ్యవహారంపై స్పందించారు. ఎవరి ఫోన్ అయినా ట్యాపింగ్ చేసే అధికారం ప్రభుత్వాలకు లేదన్న ఆయన.. ఫోన్లు ట్యాపింగ్ చేస్తే ఇబ్బంది ఏంటని మంత్రులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు శ్రీనివాసరావు. మరోవైపు అదాని వ్యహారంపై పార్లమెంట్‌లో వైసీపీ, టీడీపీ మౌనంగా ఉన్నాయని విమర్శించారు శ్రీనివాసరావు. అదానీ డొల్ల కంపెనీలు దేశ ఆర్థిక వ్యవస్థని దెబ్బతీశాయన్న ఆయన.. ప్రధాని నరేంద్ర మోదీ ఒత్తిడితోనే అదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టాయని ఆరోపించారు. సంచలనంగా మారిన అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక, 2019 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పు రెట్టింపు అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి ప్రభుత్వం చేరుకుందని మండిపడ్డారు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు.

# అది ఫోన్ ట్యాపింగ్ కాదు.. రికార్డింగ్ మాత్రమే!

(మొదటిపేజీ తరువాయి)

లేకే స్వయంగా ముందుకు వచ్చి నిజం చెపుతున్నానని అన్నారు. కోటంరెడ్డి ఫోన్ ట్యాప్ కాలేదని... కాల్ రికార్డ్ మాత్రమే అయిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఒక కాంట్రాక్టర్ కు సంబంధించి ఇద్దరం ఫోన్ ద్వారా మాట్లాడుకున్నామని... అది ఫోన్ లో యాదృచ్ఛికంగా రికార్డ్ అయిందని తెలిపారు. దీనిపై కావాలంటే కేంద్ర హోంశాఖకు, సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చని చెప్పారు. తనది ఐఫోన్ కాదని, ఆంట్రాయిడ్ ఫోన్ అని తెలిపారు. తాను ఎవరో సీఎం జగన్ కు తెలియదని చెప్పారు. వైఎస్ కుటుంబంపై తనకు విశ్వాసం ఉందని తెలిపారు.

## 18న అంగళ్లులో యవ్వనస్థుల కూడిక

**- షార్ సైంటిస్టు రాక**



కురబలకోట, ఫిబ్రవరి 8, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా మద నపల్లె దగ్గరున్న కురబలకోట మండలంలోని అంగళ్లు సీయోను ప్రార్థన మందిరంలో ఈనెల 18న యవ్వనస్థుల కూడిక నిర్వహిస్తున్నట్లు ఆ మందిర ప్రధాన పాస్టర్ విక్టర్ వేదనాయకమ్ తెలిపారు. శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష ఉప గ్రహ ప్రయోగ కేంద్రం మాజీ జనరల్ మేనేజర్ ఆర్. వరప్ర సాద్ ముఖ్య అతిథిగా వాక్యోపదేశం చేస్తారన్నారు. నీయవ్వనమును బట్టి ఎవడునినిన్ను తృణీకరింపనియ్యకుము..విశ్వాసులకుమాదిరిగాఉండు ము..(1 తిమోతి 4:12) అనే అంశంపై వాక్యోపదేశం ఉంటుందన్నారు. ఆసక్తిగలవారు హాజరు కావచ్చున్నారు. విశ్వాసాన్ని బలపరచుకోవాల్సిందిగా కోరారు.

## శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 8, మనం న్యూస్: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో ఫిబ్రవరి 11 నుండి 20వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఇందులో భాగంగా ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం మొ త్తాన్ని, పూజా సామగ్రిని శుద్ధి చేసి సుగంధ ద్రవ్యాలతో ప్రోక్షణం చేశారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థ సారధి , సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

## తొట్టంబేడు గడ్డ జగనన్న అడ్డా

**- గృహ సారథుల సమావేశంలో పవిత్ర రెడ్డి**



తొట్టంబేడు, ఫిబ్రవరి 8, మనం న్యూస్ : ఫిబ్రవరి 20 వ నువ్వే మా జగన్ ప్రారంభం..సచివాలయం కన్వీనర్లు,గ్రామ వాలంటీర్లు, మరియు కొత్తగా నియమితులు అయ్యన గృహ సారథులు కలిసి మా నమకం నువె జగన్ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 20వ తేదీ నుండి ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న ప్రభుత్వం ప్రజా మద్దతు సేకరించి స్లిప్ లను అందచేసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు అని ఈ కార్యక్రమాన్ని బాగా నిర్వహించి పార్టీని ప్రతిష్ఠమాకంగ చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కోరారు.సింగమాల లోని కె.సి.ఆర్.ఆర్ కళ్యాణ్ మండపంలో జరిగిన తొట్టం బేడు మండల వాలంటీర్లు, సచి వాలయం కన్వీనర్లు,సారథులు సమావేశాని ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమ్మలు చేస్తున ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంత మేరకు చేరాయి తెలుసుకొని వీలు అవుతుంది అని గత ప్రభుత్వానికి మన ప్రజా ప్రభుత్వానికి తేడా తెలుస్తుందనీ ఎమ్మెల్యే అన్నారు.పవిత్ర రెడ్డి మాట్లాడుతూ మా తొట్టంబేడు గడ్డ మధన్న అడ్డ ఈ సారి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తొట్టంబేడు



మండలం నుంచి వచ్చేల చేస్తాం అని తెలిపారు.తొట్టంబేడు మండలం రింగ్ రోడ్లు,లిఫ్ట్ ఇరిగేషన్ ఇలా ప్రతి ఒకటి 30 సంవత్సరాల్లో వారు చేయలేనిధి మా నాన్న బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సహాయం కావాలన్నా ఎల్లపుడూ మేము వైఎస్ ఆర్సీపీ కార్యాలయం నందు అందుబాటులో ఉంటాం అని తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల జెసిఎస్ ఇంఛార్జి భక్తవత్సలం,చంద్రయ్య నాయుడు, శ్రీరాములు రెడ్డి,చంద్రయ్య యాదవ్,కొన్నలి రమేష్,గురవా రెడ్డి,చింత రాజేంద్ర,జీ.వి నాయుడు, సుబ్ర మణ్యం యాదవ్, ప్రేమ్,నరసింహ నాయుడు, ప్రకాష్, ఓంకార్,పెరుమాళ్, సుబ్రమణ్యం నాయుడు,వెంకీ,కో ఆప్షన్ మెంబర్ ప్రేమ్ కుమార్,భాస్కర్ రెడ్డి,సుబ్బయ్య,గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో టీటీడీ విద్యాసంస్థలు

**- జేఈవో సదా**

**- ఘనంగా శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవం**





తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 8, మనం న్యూస్: సామాజిక బాధ్యతగా పెద్ద ఎత్తున విద్యా సంస్థలను నిర్వహించడం టీటీడీ కే సాధ్యమైందని జేఈవో శ్రీమతి సదా భార్గవి అన్నారు.టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి,ఈఓ ఎవి.ధర్మారెడ్డి పర్యవేక్షణ, అధ్యాపకులు, సిబ్బంది సమష్టి కృషితో విద్యాసంస్థలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని ఆమె తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ , తిరుపతిలో దాదాపు 100 ఎకరాల స్థలంలో పీజీ, డిగ్రీ, ఇంటర్మీడియట్ పాలిటెక్నిక్ కళాశా లల ఏర్పాటుకు కృషిచేసిన డాక్టర్ రాజేశ్వరి మూర్తి సేవలను ఈ సందర్భంగా కొనియా డారు. అదేవిధంగా పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు విభాగాధిపతి శ్రీమతి ప్రేమావతి కళాశాలల అభివృద్ధికి నిరం తరం సూచనలు సలహాలు అందిస్తున్నారని ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థులు తెలిసీ తెలియని వయసులో ఇంటర్మీడియట్ లోకి అడుగుపెడతా రన్నారు. ఈ దశలో తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు తగిన విధంగా తోడ్పాటును అందిస్తే వారు ఉన్నత దశకు చేరుకోగలరని చెప్పారు. చదువు కేవలం ఉద్యోగం కోసమే కాదని, పరిపూర్ణమైన మని షిగా తయారు కావడానికి విద్యను అభ్యసిం చాలని అన్నారు. ఒత్తిడి కారణంగా ఆత్మహత్యల వైపు వెళ్లకుండా, విద్యపై ఇష్టాన్ని పెంపొందిం చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యా సంస్థల్లో మౌలిక వసతులు పెంచడంతోపాటు మరింత నాణ్యమైన విద్యాబోధన జరుగుతో oదని ఆమె చెప్పారు.తద్వారా కళాశాలలకు న్యాక్, ఎన్.బి.ఎ.గుర్తింపు లభిస్తున్నాయని తెలిపారు. క్రమశిక్షణ, అంకితభావం, ప్రణాళికా బద్ధంగా చదివితే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచ రించాలని, సనాతన హైందవ ధర్మ పరి రక్షణకు పాటుపడాలని జేఈవో కోరారు. ఇంజి నీరింగ్, మెడికల్, సిఏ తదితర పోటీ పరీక్షల్లో విద్యార్థినులు విజయం సాధిస్తే, ఆ కోర్సులు చదివేందుకు అయ్యే ఖర్చును టీటీడీ భరిస్తుం దని ఈ సందర్భంగా శ్రీమతి సదా భార్గవి వెల్లడించారు. అనంతరం పలు అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఆమె ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ముందుగా కళాశాలలోని శ్రీవారి విగ్రహానికి జేఈవో పూజలు నిర్వహించారు. కళాశాల ప్రగతి రికార్డులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా డిజిటల్ క్లాస్ రూమ్ ను ఆమె ప్రారం భించారు. ఆ తర్వాత విద్యార్థులు సాంస్క ృతిక కార్యక్రమాలను చక్కగా ప్రదర్శించారు. ఆకట్టుకున్న ఆర్ట్ ఎగ్జిబిషన్ తిరుపతికి చెందిన ప్రముఖ చిత్రకారిణి శ్రీమతి బి.కిరణ్ కుమారి రూపొందించిన చిత్రాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ జేఈవో ప్రారంభించారు. ఎగ్జిబిషన్ లోని గ్యాలరీలను సందర్శించి చాలా బాగున్నా యని చిత్రకారిణిని అభినందించారు.ఈ కార్యక్ర మంలో డిఇఓ డా. భాస్కర్‌రెడ్డి,కళాశాల ప్రిన్సి పాల్ డా.భువనేశ్వరి దేవి, పద్మావతి డిగ్రీ,పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా. మహదే వమ్మ, పద్మావతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపా ల్ డా. అశుంత, స్టూడెంట్ లీడర్ కుమారి శైలా భాను, కళాశాలఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**- నవరత్నాలతో నవ శకానికి నాంది..**

**- పంచాయతీ అభివృద్ధికి రూ.3.69 కోట్ల నిధులు**

**-తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**- గడప గడపలో అపూర్వ ఆదరణ**



తిరుపతి, ఫిబ్రవరి 8, మనం న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో నవశకానికి నాంది పలికారు.. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మం డలం పుదిపట్ల గ్రామ పంచాయతీలో ఎంపీపీ మోహిత్ రెడ్డి గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహా పాదయాత్ర ప్రారంభించారు. అంతకుముందు ఎంపీపీ మోహిత్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఎంపీటీసీ శ్రీకాంత్, బడి వెంకటేష్ యాదవ్, మల్లారపు శ్రీరాములు, సుబ్రమణ్యం నాయుడు తదిత రులు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. టపాకాయల మోత, పూల జల్లులతో పాటు అడుగడుగునా హారతులు పట్టి ఆహ్వానం పలికారు. అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరించారు. వారితో కూర్చుని ముచ్చటించారు. చైతన్యపురం, బ్యాంకు కాలనీ, రజకుల కాలనీ, నందమూరి కాలనీ, అరుణమ్మ కాలనీ, అరుదంతీపురం, గాంధీపురంలలో మహా పాదయాత్ర కొనసా గింది.. ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులకు చాక్లెట్ లు పంచిపెట్టారు. అందరూ మెచ్చేలా సీఎం జగన్ పాలన..రాష్ట్ర ప్రజానీకం మెచ్చేలా సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారని ఎంపీపీ మోహిత్ రెడ్డి కొనియాడారు. పార్టీలకు అతీ తంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కులం, మతం, వర్గం చూడటం లేదని స్పష్టం చేశారు. నవరత్నాలతో నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని తెలియజేశారు. పుదిపట్ల పంచాయతీలో ఇంటింటికీ వెళ్లిన ఎంపీపీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందు తున్నాయా... మీకు ఎంత లబ్ధి చేకూరిందని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అమ్మఒడి, చేయూత, వైఎస్సార్ రైతు భరోసా, వసతి దీవెన, విద్యా దీవెన పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని వివిధ వర్గాల ప్రజలను ఆరా తీశారు. సంక్షేమ పథకాలు సకాలంలో సక్రమంగా అందుతున్నాయని ప్రజలు తెలియ జేశారు. లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ప్రజల నుంచి స్వీకరించిన వివిధ వినతులను పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. గడపగడపకు మహా పాద యాత్ర కార్యక్రమం పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణకు ఎంపీపీ అభివాదం తెలియజేశారు. పంచాయతీ ప్రజలు ఎంపీపీకి గడప గడపన ఆత్మీయతను కనబరిచారు. సీఎం జగన్ అన్నను, ఎమ్మెల్యే చెవిరెడ్డి ని మీరు ఆశీర్వదించి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..సంపూర్ణ మద్దతు.. ఎంపీపీ మహా పాదయాత్రకు మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, చిగురువాడ సర్పంచ్ ముచ్చెలి ప్రదీప్‌రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు అవిలాల లోకనాధ రెడ్డి, అవిలాల సర్పంచ్ రమణ,లింగేశ్వరనగర్‌సర్పంచ్ ముసు గు కోటేశ్వర రావు, పార్టీ యువజన అధ్యక్షుడు సాయి రాయల్, మాజీ ఓబీసీ సెల్ జిల్లా వైస్ ఛైర్మెన్ తుంటి సుదాయాదవ్ విచ్చేసి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఎంపీపీతో పాటు గడప గడపకు పర్యటించారు. పుదిపట్ల పంచాయతీలో దాదాపు రూ.3.69 కోట్ల నిధులు వివిధ అభివృద్ధి పనులకు కేటాయించారు. ఇందులో 18 సిమెంట్ రోడ్లకు రూ.1.48 కోట్లు ఖర్చు చేయగా, భవన నిర్మాణాలకు రూ.72.60 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. ఇందులో కర్మక్రి యల కేంద్రం, గ్రామ సచివాలయం భవన నిర్మాణాలు పురోగతిలో ఉండగా, యోగా ధ్యాన మందిరం, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ భవనాలు, తదితర భవన నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పార్లపల్లి దామోదర్ రెడ్డి, పంచా యతీ నాయకులు గోపి, మహేంద్ర, మురళి, కోదండయ్య, దిలీప్, కృష్ణదాస్ ఇతర నాయ కులు తదితరులు భాగస్వాములయ్యారు.

## రెండు ప్రాంతాల్లో 38 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



రేణిగుంట, ఫిబ్రవరి 8, మనం న్యూస్: రైల్వే కోడూరు మండలాలలో జరిగిన కూంబింగ్ ఆపరేషన్లలో టాస్క్ ఫోర్సు టీమ్ లు 38 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నాయి. కర్నూలు రేంజి డీఐజి సెంథిల్ కుమార్ అధ్వర్యంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాలతో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డిలకు చెందిన రెండు టీమ్ లు మంగళవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ కు చెందిన టీమ్ రేణిగుంట మండలం కృష్ణాపురం ఫారెస్ట్ బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టింది. బుధవారం తెల్లవారుజామున శేషాలచంలోని చీకిగుట్ట వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని సమీపించే లోపు టాస్క్ ఫోర్సు సిబ్బందిని గమనించి దుంగలను పడేసి చీకట్లో కలసి పోయారు. ఆ ప్రాంతంలో 22ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆర్ఎస్ఐ టీ.విష్ణు వర్ధన్ కుమార్ టీమ్ రైల్వే కోడూరు మండలం బాలపల్లి సెక్షన్ వద్ద కూంబింగ్ చేపట్టింది. సిద్దిలేటి కోన కంగిమడుగు వద్ద ఎర్రదుంగలను మోసుకుని వస్తున్న సిబ్బంది కనుగొన్నారు. వారి వైపు టార్చిలైట్లు వేయడంతో, కొండకు ఎత్తులో ఉన్న స్మగ్లర్లు దుంగలను పడేసి పారిపోయారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది మిట్టమీదకు చేరుకునే లోపు దుంగలు మాత్రమే కనిపించాయి. అక్కడ 16దుంగలు లభ్యమయ్యాయి. రెండు సంఘటనల్లోనూ దుంగలను స్వాధీనం చేసుకుని, స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో స్వాధీనం చేయగా, సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్ నాయక్ లు దర్యాప్తు చేస్తున్నారు. కూంబింగ్ ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ చక్రవర్తి అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



కుప్పం, ఫిబ్రవరి 8, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధిం చిపైపాల్యం పంచాయితీ కి చెందిన పెద్ద ఓని గ్రామంలో ఉండు నిరుపేద అయిన మునెమ్మ మరణానికి మాజీ ముఖ్య మంత్రిచంద్ర బాబు నాయుడు తరుపున ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున వారికి అంత్యక్రియలను కోసం ఆర్థిక సహాయం కింద 10 వేలు రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి వెల్లెప్ప, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు మణి, పార్టీ అధ్యక్షులు గోవింద స్వామి నాయకులు, తొట్లమని, తీర్థగిరి పాల్గొన్నారు..

## నారా లోకేష్ యువగళానికి సంఘీభావం తెలిపిన రాటకొండ విష్ణు, హర్షవర్ధన్ రెడ్డి



మదనపల్లె, ఫిబ్రవరి 8, మనం న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యు వగళం పాదయాత్ర 13వ రోజు చేరుకుంది. 13వ రోజైన బుధవారం మద నపల్లి నియోజ కవ ర్గానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ హర్షవర్ధన్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డిలు యువగళంలో పాల్గొని యువనేత వెంట నడిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళానికి ప్రజల నుండి అపూర్వ సందడ లభిస్తోందని కితాబునిచ్చారు.యువత,రైతులు,శ్రామికులకు భరోసానిస్తున్న ఆయన పాదయాత్రను సాగిస్తున్నారన్నారు.మరీముఖ్యంగా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని,వారి సాధకబాధలను ప్రత్యక్షంగా తిలకిస్తున్నారన్నారు. ప్రస్తుత అధికార పార్టీ అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు వివరించే విధానం అద్భుతంగా ఉందన్నారు.పాదయాత్ర ప్రారంభం కావడానికి ముందు తమను చూడగానే ఎంతో ఆప్యాయంగా పలకరించాలని వారు తెలిపారు.నారా లోకేష్ పాదయాత్రకు వెన్నంటే ఉండి విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.

# లోపాలతో పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కె) జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రంలో మెరుగైన సేవలు అందించాలి**





తిరుపతిటౌన్, ఫిబ్రవరి 08, మనం న్యూస్: రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) మరియు జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రంలు మెరుగైన రీతిలో నాణ్యత పెంపుదలతో సేవలు అందించే దిశలో భాగంగా జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ఆంధ్ర రాష్ట్ర వైద్య శాఖ ఆధ్వర్యంలో పుట్టిన పిల్లల మొదలు 18 సం. ల బాలలకు చెందిన చిన్న పిల్లల డాక్టర్లు, గుండె సంబంధ డాక్టర్లు, ప్రత్యేక అవసరాల ఎడ్యుకేటర్స్, ఫిజియథెరపీ, పారామెడికల్, మానసిక రోగుల డాక్టర్లు, మూగ, చెవిటి, కంటి చూపు కు సంబంధించిన వివిధ ప్రత్యేక అవసరాలకు చికిత్స అందించే వైద్యులకు, డి ఈ ఐ సి మేనేజర్లకు నిర్వహి స్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో నేటి బుధవారం సాయంత్రం స్థానిక రుయా ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రుయా ఆసుపత్రిలోని చిన్న పిల్లల విభాగంలో ఈ నెల 6 నుండి 10 వరకు ఏర్పాటు చేసిన ఐదు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడు తూ జాతీయ గ్రామీణ వైద్య మిషన్ ద్వారా ఏర్పాటుచేసిన దీూఖ డిఈఐసి శిక్షణ కార్యక్రమం లో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వివిధ స్పెషాలిటీలకు చెందిన డాక్టర్లు ఈ శిక్షణను ఎంతో శ్రద్ధతో మనసు పెట్టి మాస్టర్ ట్రైనర్లు చెప్పిన విలువైన అంశాలను తెలుసుకొని బాలల ఆరోగ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకొనుటలో ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. శిక్షణలో పాల్గొనేటప్పుడు సర్వీసు ఎక్కువ ఉంది అని, అన్ని తెలుసు అనీ అనుకోకుండా మెంటర్ లు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని నేర్చుకుని వాటిని క్షేత్ర స్థాయిలో అమలుపరచాలని కోరారు. చాలా మంది పిల్లల్లో పౌష్టికాహార లోపం గల, ఎత్తు తక్కువ బరువు తక్కువ గల పిల్లలు, రక్త హీనత, బుద్ధిమా oద్యం, ప్రవర్తన లోపాలు, పక్షవాతం, నరాల బలహీ నత తదితర లోపాలతో పుట్టిన పిల్లల మొదలు 18 సంవత్సరాల బాలలలో ఏర్పడిన లోపాలను ముందుగా గుర్తించే దిశలో మెరుగ్గా వారికి సకాలంలో జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రంలో చికిత్స అందించేలా ఉండాలని, మంచి ఆరోగ్యంతో కూడిన భారత పౌరు లుగా తయారయ్యేలా బాలలకు మంచి వైద్య చికిత్స అందించాలని సూచించారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వ సహాయం పొందిన పాఠశాలల్లో 1 నుండి 12 తరగతులలో చేరిన 6-18 సంవత్సరాల పిల్లలకు, పుట్టినప్పటి నుండి 6 సంవత్సరాల వరకు పిల్లలను కవర్ చేయాలని లక్ష్యంగా, =దీూఖ కింద పిల్లల స్క్రీనింగ్ కమ్యూనిటీ స్థాయి మరియు ఫెసిలిటీ సెంటర్ల నుండి గుర్తించిన బాలలకు మంచి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.అనంతరం అందులోని న్యూట్రి షన్ రేహాబిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ తనిఖీ చేసి అందులోని పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారికి అందుతున్న వైద్య సేవలపై పిల్లల తల్లులతో మాట్లాడి తెలుసుకున్నారు. వంటశాల, ఆహార నాణ్యత పరిశీలించారు. వారితో మాట్లాడుతూ 3 నుండి 4 వారాల వరకు చికిత్స తీసుకున్న అనంతరం ఇంటికి వెళ్ళిన తర్వాత అంగన్వాడీ కేంద్రాల నుండి అందించే పాలు, గుడ్లు, చిక్కీలూ తదితర పౌష్టిక ఆహారం, ఏఎన్ ఎం వారు అందించే ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లు క్రమం తప్పక వాడాలని అన్నారు. అనంతరం జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రం నూతన భవనాన్ని సందర్శించి అక్కడ వివిధ ఆరోగ్య లోపాలు గల బాలలకు అందిస్తున్న వినికిడి లోపాలు, ఆప్టో లోపాలు, స్పీచ్ థెరపీ చికిత్స విధానం పరికరాల పని తీరు డాక్టర్లను అడిగి తెలుసుకుని పిల్లలకు మంచి చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్ర మంలో సెంట్రల్ టీమ్ అడ్వైజర్ డాక్టర్ దీప్తి ఖన్నా, శ్రీనివాసులు రెడ్డి స్టేట్ నోడల్ అధికారి =దీూఖ, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శాంత కుమారి మాస్టర్ ట్రైనర్ డా. ప్రదీప్, డా. తారకేశ్వరి తదితర డాక్టర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి సీఎం జగన్

- చంద్రన్న పాలనలో 4,923 మందికి విదేశీ విద్య
- జగన్ పాలనలో 213 మందికి విదేశీ విద్య
- న్యాయం చేసిందెవరు? అన్యాయం చేస్తోంది ఎవరు?



గోరంట్ల, ఫిబ్రవరి 8, మనం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి అదేశాల మేరకు వైసీపీ గత మూడున్నర ఏళ్ల పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ... మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ మరియు మేకల జయరాం ఆధ్వర్యంలో మండల బి సి,ఎస్ సి, ఎస్ టి కాపు వర్గాల నాయకులతో కలిసి పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో ధరించి విదేశీ విద్యను దూరం చేసిన జగన్... బీసీల ద్రోహి సీఎం జగన్.. అంటూ నినదిస్తూ... మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో4923 మంది పేద విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు 10 లక్షల రూపాయలు చొప్పున 364 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం విదేశీ విద్యకు చేయూతనిస్తే? ప్రస్తుత జగన్ పాలనలో విదేశీ విద్యకు 20 లక్షల రూపాయలు ఇస్తామని ఉత్తరప్రగల్బాలు పలికి వాటిని కుదించి 213 మందికి విద్యార్థులకు మాత్రమే వర్తింపజేశారని, ఇది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కాపు వర్గాల విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని నిరసన కార్యక్రమం చేపట్టారు. తదనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని పలు నినాదాలతో మండల డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంపన్న వర్గాలతో సమానంగా బడుగుబలహీన వర్గాల వారందరికీ కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యను అమలు చేసిందని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో గడచిన ఐదేళ్లలో బీసీ,ఎస్సి,ఎస్టీ వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు రూ 10 లక్షల చొప్పున రూ 364 కోట్లు ఆర్థిక సహాయం అందించారని, అప్పటి ప్రతిపక్ష నేత... ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ప్రచారం లో 20 లక్షల రూపాయలతో విదేశీ విద్యా అందిస్తామని హామీ ఇచ్చి, మెనిఫెస్టోలో కూడా పేర్కొన్నారని,గత టిడిపి ప్రభుత్వ పాలనలో వేల మందికి అన్ని వర్గాల పేద విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లు ఖర్చు పెట్టినా ఎలాంటి ప్రచారం చేసుకోలేదని,కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 213 మందికి 19 కోట్లు రూపాయలు ఖర్చు చేసి దానికి 20 కోట్ల రూపాయలతో ప్రకనందులిచ్చారని, అంతేగాక సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రపంచ మేధావి, విద్యావేత్త డాక్టర్ అంబేద్కర్ పేరును కూడా తీసివేసి నిస్సిగ్గుగా తనపేరు పెట్టుకున్నారని వారి తెలుపుతూ విమర్శించారు.చాకలి రామచంద్ర,వేణు రాయ ల్,నరేష్ యాదవ్, నరేంద్ర రాయల్,సుబ్బరాయుడు,కురువ నాగరాజు, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, సోము,మని శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,రవి నాయక్, కార్తీక్,గాది మల్లికార్జున, ముమైత్ ఖాన్ తదితర టిడిపి మైనార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు , టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర స్థాయి దళిత మోర్చా కార్యవర్గ సభ్యురాలికి అవమానం



కూడేరు, ఫిబ్రవరి 8, మనం న్యూస్: దళిత మహిళలు అడుగడుగునా అవమానాలను ఎదుర్కొంటున్నారు.తాజాగా ఆదివారం కూడేరు మండలంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ఉరవకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఎస్సి దళిత మోర్చా కార్యవర్గ సభ్యురాలైన కొట్టం జయలక్ష్మి కి అవమానం ఎదురైంది.స్థానికంగా కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామానికి చెందిన జయలక్ష్మి బీజేపీ పార్టీలో చురుకైన దళిత మహిళా నాయకురాలు.పార్టీని బలోపేతం చేయడం కోసం కష్టపడుతున్న ఈమెను రాష్ట్ర స్థాయి నాయకులు గుర్తించి రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఇది మింగుడు పడని నియోజకవర్గ స్థాయి నాయకులు, నాయకురాళ్లు ఆదివారం జరిగిన సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిపించి సభావేదిక మీదకు పిలవకుండా కనీస గౌరవం ఇవ్వకుండా అవమానించారు.ఈ విషయమై పార్టీ పెద్దలతో పార్టీలో రెడ్డి సామజిక వర్గానికి చెందిన వారికే పెద్ద పీట వేస్తున్నారని ఎస్సి వర్గా నికి చెందిన వారిని పట్టించుకోవడం లేదంటూ తను కన్నీటి పర్యంతమైనది.విషయం తెలుసుకున్న దళిత కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

## క్రీడల్లో జాతీయ స్థాయికి ఎంపికైన వశిష్ట స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు




ఓబుల దేవర చెరువు, ఫిబ్రవరి 8, మనం న్యూస్: క్రీడల్లో ఓబుల దేవర చెరువు వశిష్ట స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జుట్టుకు ఎంపిక అయినట్లు కళాశాల కరస్పాండెంట్ పిట్ట శివ శంకర్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా బుధవారం స్కూల్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత వారోత్సవాలపై కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో వశిష్ట స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గెలుపొంది మెడల్ సాధించడమే కాకుండా జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని ప్రతి విద్యార్థిని విద్యార్థి పోటీ తత్వం అలవర్చుకొని చదువులోనూ క్రీడలను రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సూచించారు,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జయసింహారెడ్డి మాట్లాడుతూ ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన అండర్ 14 100 మీటర్ల పరుగు పందెంలో యశోద అన్న విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సొంతం చేసుకోవడమే కాక జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఇటీవల కొనకొండ్లలో జరిగినఅండర్ 14 క్రికెట్ విభాగంలో అభినయ్ అన్న విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 క్రికెట్ విభాగంలో జాతీయ జట్టులో చోటు సంపాదించినట్లు ఆయన తెలిపారు, అలాగే భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ విభాగంలో జరిగిన కోకో కబడ్డీ పోటీల్లో పాఠశాల విద్యార్థులు బాలుర జుట్టు రన్నరప్ గా నిలవడం జరిగిందని అన్నారు. అలాగే ఐఐటి ఎగ్జామ్ లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందించారు, క్రీడల్లో విద్యార్థుల ఇంతటి విజయానికి కారణమైన వశిష్ట పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాంబాబుని కదిరి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అభినందించారు, ఇంతటి ఘనవిజయాన్ని అందించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ పిట్ట శివశంకర్రెడ్డి జయ సింహ రెడ్డి అభినందించారు.

## జడ్పీ మాజీ అధ్యక్షులు, కేకేపీలోకి చేరిక



బళ్ళారి, ఫిబ్రవరి 8, మనం ప్రతినిధి: జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు, బిజెపి నాయకులు సిరిగేరి గ్రామానికి చెందిన, శ్రీమతి దుర్గమ్మ రామచంద్రప్ప గాలి జనార్దన్ రెడ్డి నూతనంగా స్థాపించిన కళ్యాణ కర్ణాటక ప్రగతిపక్ష పార్టీలోకి చేరారు. బళ్లారిలోని గాలి జనార్దన్ రెడ్డి నివాసానికి తరలి వెళ్లి లక్ష్మీ అరుణ గాలి జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. లక్ష్మీ అరుణ వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. తమ ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు అయిన పార్టీ అభివృద్ధి కోసం శ్రమించాలని కోరారు. అనంతరం బిజెపి నాయకుడురామచంద్రప్ప మాట్లా డుతూ, తన భార్య జిల్లా పంచాయతీ అధ్యక్షురాలుగా ఎంపిక అయ్యేందుకు ఆ రోజుల్లో మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి ఎంతో శ్రవించారన్నారు. జిల్లా అభివృద్ధిని ఆకాంక్షించే గాలి జనార్దన్ రెడ్డి పార్టీలో చేరడం వల్లప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తమ భావిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో తాలూకా ప్రముఖుడు ధరప్ప నాయక్ లతోపాటుపలువురు అభిమానులు పాల్గొన్నారు.

## రాయంపల్లి గ్రామంలో పశు విజ్ఞాన కేంద్రం ద్వారా పశు యజమానులకు అవగాహన సదస్సు



రాయదుర్గం, ఫిబ్రవరి 8, మనం న్యూస్: మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో డాక్టర్ ఎ. శిరీష, ఎ. హెచ్. వెంకటేష్ ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశు యజమానులకు ప్రస్తుత సీజనల్ (సకాల )వ్యాధులపై ప్రజలకు డాక్టర్ ఎ.శిరీష అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వ్యాధులపై ,అనారోగ్యానికి గురి అయిన పశువులను,గొర్రెలను ,మేకలను, పరీక్షించి వాటికి రోగ నివారణ కొరకు తగు మందులు అందించారు. అలాగే పశువుల యజమానులకు సెక్స్ సోర్ట్ సెమెన్ గురించి వివరించి వాటికి సంబందించిన వ్యాక్సిన్ గురించి చెప్తూ, దాని యొక్క ధర ఇతర రాష్ట్రాల్లో 1350 రూపాయలు,పశువుల యజమానులకు అయితే 500 రూపాయలు చెల్లిస్తే మిగిలిన 850 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ప్రజలకు తెలిపారు.సెక్స్ సోర్ట్ సెవెన్ పనిచేయని ఎడల నేరుగా పశువుల యాజమాన్యం అకౌంట్లోకి తిరిగి 500 రూపాయలు ప్రభుత్వమే నేరుగా జమ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, పశువులు,గొర్రెలు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు

### ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి




బళ్లారి, ఫిబ్రవరి 8, మనం ప్రతినిధి: ఒక ఎమ్మెల్యేగా తనకు ఉన్న దేయ్యాన్ని సంపూర్ణంగా, ముగించడంతో పాటు, తన అధికార అవధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని బళ్ళారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సిటీ నియోజకవర్గ పరిధిలోని పదవ వార్డు రాణి తోట ఏరియాలో పేద కుటుంబాలు 650 ఇంటి స్థలాల హక్కు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఎంతో విశ్వాసం ఉంచి ఓట్లు వేసి గెలిపించారని, అందుకు ప్రతిఫలంగా తాను తన అధికార అవధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేరేందుకు శ్రమించానన్నారు. రాష్ట్ర మంత్రి బి శ్రీరాములు, తాను కలిసి ఎన్నో పథకాలను ప్రజల దగ్గరికి చేర్చమన్నారు. ఇంతటి గురుతర బాధ్యతను ముగించేందుకు సహకరించిన ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిహక్కుపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కార్యక్రమంలో కార్పొరేటర్, బిజెపి యువ నాయకుడు కోనంకి తిలక్ కుమార్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న సేన జిల్లా అధ్యక్షుడుగా నవీన్



హిందూపురం రూరల్, ఫిబ్రవరి 8, మనం న్యూస్: స్థానిక మునిసిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన నవీన్(లాయర్ చంటి)సర్దార్ పాపన్న సేన శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా నియమితులెయ్యారు.ఈ సంధర్భంగా ఈడిగ నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి సర్దార్ పాపన్న సేన శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గర్విస్తున్నా అన్నారు. ఈ సందర్భంగా పంజాల జైహింద్ గౌడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్న అన్నారు. హైదరాబాద్ కార్యాలయంలో పంజాల జైహింద్ గౌడ్ సర్దార్ పాపన్న సేన జాతీయ అధ్యక్షులు గౌడ్ చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని తీసుకున్న అని తెలిపారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని సర్దార్ పాపన్న విగ్రహాన్ని జిల్లాలో ప్రతిష్టించడానికి సన్నాహాలు మొదలు పెడుతున్నానని తెలిపారు. ఈడిగ గౌడ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య రాజ్ గౌడ్, తీగల రమణ గౌడ్ తది తరులు పాల్గొన్నారు. నవీన్ కు ఎమ్మెల్సీ మహమ్మద్ ఈక్బాల్, అడ్వకేట్ ఇందాధ్ శుభాకాంక్షలు తెలిపారు.

## కలప దోపిడీని పట్టించుకోని అటవీ శాఖ అధికారులు



చిలమత్తూరు, ఫిబ్రవరి 8, మనం న్యూస్: మండలంలో కలప దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది... ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు పెద్ద పెద్ద వృక్షాలు ఎక్కడ పడితే అక్కడ నరికి వేస్తూ స్థానిక హోటల్ కు తరలిస్తున్నారు..అందులో భాగంగా కొడికొండ చెక్ పోస్ట్ వద్ద గల గంగోత్రి రెస్టారెంట్ డాబాలో వేప, కానుగ, చింత మొదలైన వృక్షాలకు సంబందించిన కలపను వినియోగిస్తున్నారు.. పెద్ద పెద్ద రెస్టారెంట్లో కూడా గ్యాస్ వినియోగిస్తున్నారు అయినా గంగోత్రి హోటల్ నిర్వాహకులు కలపను విపరీతంగా వాడడం పై చర్చనీయాంశంగా మారింది ..44వ నంబర్ జాతీయ రహదారి హోటల్ సమీపంలోనే ఫారెస్ట్ చెక్ పాయింట్ ఉన్న ఏమాత్రం పట్టించుకోవడం గమనార్హం...ఒక మొక్క వృక్షం గా మారాలంటే ఏళ్ల సమయం పడుతుంది అయితే ఇలాంటి వారు నిర్లక్షం కారణంగా తమ స్వలాభం కోసం విలువైన వృక్ష సంపదను సర్వనాశనం చేస్తున్నారు మండలంలో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న కారణంగా కలపను అక్రమ రవాణా చేస్తున్నారన్న విషయం తెలిసిన అటవీ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం పై విమర్శలు వినపడుతున్నాయి.

# రానున్నది హస్త పాలనే..!

- వైసీపీ పనైపోయింది
- ఆరు సూత్రాలతో అభివృద్ధి
- గెలుపు గుర్రాలకే టికెట్లు
- మీడియా చైర్మన్ తులసి రెడ్డి



ముదిగుబ్బ, ఫిబ్రవరి 8, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేసారు. బుధవారం ఆ పార్టీ మండల కన్వీనర్ నిసార అహ్మద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పనైపోయినట్లేనని, రానున్న రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమని జోస్యము చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని చెప్పారు. జగన్ సర్కారులో రాష్ట్రం అవినీతి, అరాచక, మద్యం, గంజాయి, జూద, డ్రగ్గాంధ్రప్రదేశ్ గా మారిపోయిందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, శాండ్, వైన్, బియ్యం ఎర్రచందనం మాఫియాలు రాజ్యమేలుతు న్నాయని వివరించారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే రోజులు దగ్గర పడ్డాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని, స్వగృహప్రవేశం చేయాలని ఆయన పిలుపుని చ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన జీవిత ఆశమని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పదే పదే చెప్పే వారిని ఆయన సాధన కోసం అందరం చేయి చేయగలుగుతామని పిలుపుని చ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆ రు సూత్రాల కార్యక్రమం అమలు చేసి దేశాభి వృద్ధికి పాటుపడుతామ న్నారు. రైతులు ప్రతి ఏటా పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్ట పోతున్నరని అందుకోసం మూడు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామన్నారు. అలాగే కేవలం 500 రూపాయలకే వంటగా సిలిండర్ సరఫరా చేస్తామన్నారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 6వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలుతో పాటు రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు చేస్తామన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ తో సహా విభజన చట్టంలో పేర్కొనబడిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వివేకా హత్య కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరున్నారో ప్రజలకందరికీ తెలుసన్నారు. వివేకా కుమార్తె తెచ్చిన ఒత్తిడి మేరకు ఈ కేసులో సీబిఐ విచారణ నిష్పక్షపాతంగా జరుగుతోందని చెప్పుకోచ్చారు. అలాగే గెలుపు గుర్రాలకే తాము రానున్న ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ధర్మవరం ఇంచార్జి అశ్వర్థ, ముదిగుబ్బ మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, నాయకులు శ్రీహరి ప్రసాద్, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ప్రభాకర్, శివయ్య, వెంకటేష్, నారాయణస్వామి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యకు పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలి



గుంతకల్లు, ఫిబ్రవరి 8, మనం న్యూస్: మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్ పవన్ కుమార్ గౌడ్ విదేశీ విద్య పై ఆంక్షలు ఎత్తి వేయాలని ర్యాలీ నిర్వహి0చి ఎమ్మార్వోకీ వినతిపత్రం అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. పట్టణ టీడీపీ పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాల యం వరకు విదేశీవిద్య అనేక ఆకాంక్షలు నిరస నగా ర్యాలీతో వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లా డుతూ ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అనేక ఆంక్షలు పెట్టి పేద విద్యార్థులు పథకంకు అర్హతలు లేకుండా, విదేశీ విద్యకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద బలహీన వర్గాల విద్యార్థులు ఇతర దేశాల్లో చదువుకోవడానికి విదేశీ విద్య పథకం తెచ్చి ఏలాంటి షరతులు లేకుండా 4923మంది బీ సీ, ఎస్సి, ఎస్టీ, ఓసి మైనార్టీ పేద విద్యార్థుల కోసం విదేశాల్లో చదివించారన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అనేక షరతులు పెట్టి ఈ 4 సంవత్సరాలో కేవలం 213మంది విద్యార్థులకు ఇచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. అలాగే చదువు పూర్తి అయినా విద్యార్థులకు స్కాలర్ షిప్ అందక కాలేజ్ యాజమాన్యం సర్టిఫికెట్ ఇవ్వలేదని దీంతో విద్యార్థులు నిరుద్యోగులకు మిగిలిపోతున్నారని తెలియజేశారు.రాయల్ రామయ్య, టి. కేశప్ప, తలారి మస్తానప్ప, జింకల జగన్నాథ్, పాల్ మల్లికార్జున, లాయర్ ప్రతాప్, ఫజులు, వాల్మీకి రాము, మంగళి లక్ష్మీ నారాయణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మన్న, ఎం రామాంజినేయులు, మల్లేష్, రంజాన్ ,బి లక్ష్మి , సుజాత, జయమ్మ, మాదన్న, డి రామాంజినేయులు, బాబు, చిన్ని, సుధ, చికెన్ జగన్, నల్గొండ బాబు, సుంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌరాణిక నాటకాలను ప్రోత్సహించాలి

బళ్లారి, ఫిబ్రవరి 8, మనం ప్రతినిధి: సమాజానికి ఉత్తమ సందేశాన్ని అందించే పౌరాణిక నాటకాలను ప్రజలు తరచుగా చూసి ప్రోత్సహించాల్సిన అ వసరం ఎంతైనా ఉందని బళ్లారి గ్రామీణ విభా గం ఎమ్మెల్యే బి. నాగేంద్ర పేర్కొన్నారు. తాలూ కా పరిధిలోని హోన్నల్లి గ్రామంలో గ్రామీణ కళాకారులచే పాండు విజయ అర్థాత్ కిచకన వదే అన్న కన్నడ నాటకాన్ని ప్రారంభించి మాట్లాడారు. పురాణాలకు సంబంధించిన నాటకాలు మనకు మంచి చెడులను తెలుపుతావని వీటిని చూడడం వల్లమనిషిలో ఏది మంచి ఏది చెడు అన్న విషయంపై అవగాహన కలుగుతుందన్నారు. గ్రామీణ పౌరాణిక నాటకాలను ప్రేక్షకులు చూసి ప్రోత్సహించకపోతే అవి కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. భావితరాల కోసం ఇలాంటి నాటకాలను చూసి ప్రోత్సహించాల న్నారు ఈ సందర్భంగా కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుమారప్ప, డిసి హనుమంత, విశ్వనాథ్ కుమార్ స్వామి సుభాన్ అస్లాం, గ్రామపంచాయతీ ఉపాధ్యక్షుడు హనుమంత మెంబర్లు కుమారప్ప బసవరాజ్ గోవిందా కాంగ్రెస్ పార్టీ నాయకులు బి వెంకటేష్ ప్రసాద్ గోవర్ధన్ రెడ్డి అన్నా నాగరాజ్, బెనకల్ బసవరాజ్ గౌడ, వి ఎం శ్రీనాథ్,బట్టి ఎర్రి స్వామి శేఖర్,లతోపాటు



గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు. గ్రామీణ రంగస్థల నటుల ప్రోత్సాహం కోసం ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి నాగేంద్ర 25 వేల రూపాయలు విరాళం అందించారు.

# రాజధానుల వివాదం కోర్టు విచారణలో ఉంది

**రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటుపై తలెత్తిన వివాదం ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. రాజధానిపై నిర్ణయం తీసుకునే అధికారం ఆయా రాష్ట్రాలకే ఉంటుందని గతంలో కేంద్ర ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో దీనిపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటి అని వైఎస్సార్సీపీ సభ్యులు బుధవారం రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ అంశం ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 5, 6కు అనుగుణంగా నూతన రాజధాని ఏర్పాటుకు ఉన్న ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికను తదుపరి చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు అమరావతిని రాష్ట్ర రాజధాని నగరంగా ప్రకటిస్తూ 2015 ఏప్రిల్ 23న రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తదనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఆర్డీఏ చట్టం, 2020ని రద్దు చేసింది. శాసన రాజధానిగా అమరావతి, కార్యనిర్వాహక రాజధానిగా విశాఖపట్నం, న్యాయ రాజధానిగా కర్నూలు నగరాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సంఘటిత అభివృద్ధి చట్టం, 2020 (ఏపీడీఐడీఏఆర్)ని తీసుకువచ్చిందని మంత్రి వివరించారు. ఈ చట్టం చేసే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని అన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం 2021లో ఈ చట్టాన్ని రద్దు చేసింది. మూడు రాజధానులపై ఆంధ్రప్రదేశ్ హై కోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ అప్పీల్ (సివిల్)ను దాఖలు చేసింది. ప్రస్తుతం ఈ అంశం విచారణలో ఉందని మంత్రి చెప్పారు.

## ఆల్-ఇన్-వన్ స్కిన్ కేర్‌తో సరికొత్త సంతూర్ ఆరెంజ్

గాంధీనగర్, ఫిబ్రవరి 8, మనం న్యూస్: శీతాకాలంలో ఉత్సాహాలతో పాటు, ఈ సీజన్ పొడి, కఠినమైన చర్మాన్ని కూడా తెచ్చిపెట్టడం మనల్ని చాలా వేధిస్తుంది. పొడి వాతావరణం తరచుగా చాలా మందికి చర్మంపై దురద కలిగిస్తుంది. పొలుసులతో చర్మం నిస్తేజంగా, డీహైడ్రేట్ అయ్యేలా చేస్తుంది. విప్రో కన్స్యూమర్ కేర్ మరియు లైటింగ్ తన కొత్త మరియు మెరుగైన సంతూర్ శాండల్ అండ్ టర్మరిక్ సబ్బును మెరుగైన మాయిశ్చరైజేషన్, అందమైన సువాసనతో పరిచయం చేస్తోంది. ఈ క్లాసిక్ సంతూర్ సబ్బు గంధం, పసుపుల శక్తితో నిండుగా, తన వినియోగదారులకు మృదువైన, మరింత హైడ్రేటెడ్, యవ్వనంగా కనిపించే చర్మాన్ని అందించేలా మెరుగుపరచి అందుబాటులోకి తీసుకువచ్చారు.

## జేకే టైర్ నుంచి ఎక్స్‌ట్రా ఫ్యూయల్ ఎఫీషియెంట్ టైర్లు


గాంధీనగర్, ఫిబ్రవరి 8, మనం న్యూస్: పర్యావరణ అనుకూల భవిష్యత్తు నిర్మించడంతో పాటుగా క్లీన్ మొబిలిటీకి మద్దతునందిస్తూ, భారతీయ టైర్ తయారీ సంస్థ జెకె టైర్ అండ్ ఇండస్ట్రీస్ ఇప్పుడు భారతదేశంలో అత్యున్నత ఇంధన సామర్థ్యం కలిగిన టైర్లను మీడియం, కమర్షియల్ వాహనాలు (ఎం అండ్ హెచ్సీవీ) విభాగం కోసం విడుదల చేసింది. నూతనంగా విడుదల చేసిన జెట్వే జెయుహెచ్, జెట్ స్టీల్ జెడీఈఎన్ఎఫ్ శ్రేణిని లాంగ్ హౌల్ రేటెడ్ లోడ్ అప్లికేషన్స్ అవసరాలను తీర్చడం కోసం డిజైన్ చేశారు.

## కనకదుర్గమ్మ ట్రస్ట్ బోర్డ్ సభ్యులను సత్కరించిన చైర్మన్ రాఘవేంద్ర




జగ్గయ్యపేట, ఫిబ్రవరి 8, మనం న్యూస్: రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం పాలకమండలి సభ్యులుగా నియమితులైన వారిని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర బుధవారం ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నంబూరి రవి ఆళ్లూరి కృష్ణవేణి లను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆత్మీయ సత్కార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోర్డు సభ్యులుగా ఆలయానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందేలా చూడాలని పదవులకు ఎంపిక చేసిన ప్రభుత్వ విప్ సామి నేని ఉదయభాను సభ్యులుగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతి వచ్చేలా సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ పి రోశయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కాశీ కిషోర్ పటాన్ ఫిరోజ్ ఖాన్ తస్నీరు నాగేంద్ర కాట గాని నరసింహారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వట్టి వసంత కుమార్ సంతాప సభలో నివాళులర్పించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 8, మనం న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గ్రామీణ అభివృద్ధి మరియు పర్యాటక శాఖ మంత్రిగా వ ట్టి వసంత కుమార్ ఎనలేని సేవలు అందించా ర ని ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తిండిపోతాయని ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఘన నివాళులు అర్పించారు. ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ళ సమీపంలోని ఎం ఎం పురం లో జరిగిన వట్టి వసంత కుమార్ సంతాప సభలో సామినేని పాల్గొని వసంత కుమార్ తో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఉన్నత వ్యక్తిత్వం కలిగిన నేత వసంత కుమార్ అని వా రి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ సామినేని నివాళులర్పించారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



మైలవరం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి10వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతుందని,ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ యువత, మహిళలు,సీనియర్లు సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం సభ్యత్వం పొందిన వారు, ఈ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. క్రియాశీలక సభ్యత్వం 17సంవత్సరముల నుండి 70 సంవత్సరాల లోపు వయస్సు కలవారు నమోదు చేసుకోవచ్చని, క్రియాశీలక సభ్యులుగా సభ్యత్వం పొందిన ఎవరైనా ప్రమాదవశాత్తు గాయాలయితే, తక్షణ సాయం కింద 50 వేల రూపాయల వరకు వైద్య ఖర్చుల నిమిత్తం పార్టీ ఇస్తుందని, లేదా దురదృష్టవశాత్తు ప్రమాదంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో 5లక్షల రూపాయలు పార్టీ వారి కుటుంబానికి ఇస్తుందని తెలియజేశారు. జనసేనపార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఒక మంచి ఉద్దేశంతో ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని,తనకు అండగా ఉండే కార్యకర్తలకు భరోసా నింపాలనే ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇటువంటి భరోసా కార్యక్రమాన్ని ఇంత పెద్ద మొత్తంలో నిర్వహించడం లేదని, ఇది జనసేనపార్టీ నిబద్ధతకు, నిదర్శనమని కొనియాడారు. కావున జనసైనికులు, వీరమహిళలు, నాయకులు అందరూ ఈ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని, రైతులు,కార్మికులు వివిధ వర్గాల ప్రజలందరినీ సభ్యులుగా నమోదు చేయించి, వారికి అండగా నిలబడాలని కోరారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయు వాలంటీర్ల **వివరాలు:** 1.శీలం బ్రహ్మయ్య సెల్ :9951340338 2.పురమా సతీష్ కుమార్ సెల్ :784-234-5999 3. పడిగల ఉదయ్ సెల్ :83411 26411 4.ఆనం విజయ్ కుమార్ సెల్ :89199 66091 5.వీర్ల పాల్ రాజ్ సెల్ : 81849 43952. 6.చంద్రాల మురళీకృష్ణ సెల్ :63039 25677

## హైవే నిర్మాణాల్లో వేస్ట్ మెటీరియల్ వినియోగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: జాతీయ రహదారుల నిర్మాణంలో ప్లాస్టిక్, ఇనుము, స్టీల్, నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను విరివిగా వినియోగిస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2019 నుండి ఈఏడాది జనవరి వరకు ఆంధ్రప్రదేశ్లో 209 కిలోమీటర్ల మేర జాతీయ రహదార్ల నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వినియోగించినట్లు తెలిపారు. అలాగే హైవేల నిర్మాణంలో 359 లక్షల మెట్రిక్ టన్నుల పైబడి ఫ్లై

యాష్ (థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వచ్చే బూడిద), 7.28 లక్షల టన్నులు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు వినియోగించినట్లు, 68 కిలోమీటర్లు మేర రహదారి నిర్మాణంలో ఇనుము, స్టీల్ స్లాగ్ వ్యర్థాలు వినియోగించినట్లు తెలిపారు. దేశంలోని అన్ని జాతీయ రహదారుల నిర్మాణంలో ప్లాస్టిక్, ఇనుము, నిర్మాణ రంగ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు, ఫ్లై యాష్ వినియో గించే విధంగా రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ విధాన పరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతోపాటు, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ మాన్యువల్స్ కూడా ప్రచురించినట్టు మంత్రి తెలిపారు.

## ఫైల్స్ కనిపించకుండా పోవడంపై చైర్మన్ రాఘవేంద్ర ఆగ్రహం



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 8, మనం న్యూస్: తన వార్డులో మూడు నెలల క్రితం మంజూరైన రోడ్డు ఇంతవరకు పనులుమొదలు పెట్టలేదని అదేమని అధికారులు అడిగితే ఫైల్స్ కనిపించడం లేదని చెబుతున్నారంటూ ఆరో వార్డు కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ చైర్మన్ రాఘవేంద్ర కు ఫిర్యాదు చేశారు.దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన చైర్మన్ రాఘవేంద్రను కోరారు. ఆరవ వార్డులో సుమారు 15 లక్షల రూపాయలకు సంబంధించిన రోడ్డు నిర్మాణానికై టెండర్లు పూర్తయి వర్క్ ఆర్డర్ ఇచ్చినా సదర్ కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ తీసుకోకపోవడం ఆఫీసులో దానికి సంబంధించిన ఫైల్స్ లేకపోవటంతో కౌన్సిల్ సభ్యులు మనోహర్ దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ చైర్మన్ రాఘవేంద్ర దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులను పిలిపించిన చైర్మన్ రాఘవేంద్ర వివరణ కోరగా అధికారులు ఇచ్చిన సమాధానాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ను పిలిచి వివరణ అడిగారు. ఆఫీసుకు సంబంధించిన ఫైల్స్ కనిపించకుండా ఎలా ఉంటాయిఅంటూ అధికారులను ఆయన ప్రశ్నించారు. పలు శాఖల అధికారులు ఆ ఫైల్ తమ వద్ద లేదని చెప్పటంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణంఆ రోడ్డుకు సంబంధించి చేపట్టాల్సిన తక్షణ ప్రక్రియను చేపట్టి మరల ఫైల్ సిద్ధం చేయాలని రోడ్డు పనులను ప్రారంభించాలని ఆదేశించారు. కార్యాలయంలో మరోసారి ఇలాంటి ఘటనల చోటుచేసుకుని ఫైల్స్ కనిపించకుండా మాయం అయితే దీనిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక పోలీస్ ఫిర్యాదు వరకు వెళ్లేందుకు వెనుకాడేది లేదని ఆయన హెచ్చరించారు. వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ పి రోశయ్య అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన పొగాకు పండించాలి




జీలుగుమిల్లి, ఫిబ్రవరి 8, మనం న్యూస్: పొగాకు పండించే రైతులు నాణ్యమైన పొగాకును పండించాలని సి టి ఆర్ ఐ డైరెక్టర్ మాగంటి.శేషు మాధవ్ రైతులకు సూచించారు.బుధవారం సి టి ఆర్ ఐ లో జరిగిన కిసాన్ మేళ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంట లో క్రిమి సంహారక మందులు వాడకం తగ్గించి ప్రకృతి సిద్ధ మైన ఎరువుల వాడకన్ని వాడాలని సూచించారు. అప్పుడే నాణ్యమైన పొగాకు ఉత్పత్తి అవుతుందని దానితో దిగుబడి కూడ పెరుగుతుందని అన్నారు.అటువంటి నాణ్యమైన పొగాకు ను పండించడం వల్ల రైతు కు లాభాలు చేకూరుతాయని అన్నారు.అనంతరం పొగాకు పంటలకు ప్రత్యామ్నయంగా అంతర పంటలైన పసుపు,బంతి లాంటి పంటల పై కూడ రైతులు మక్కువ చూపాలని సూచించారు.అందుకాను గుణంగా సి టి ఆర్ ఐ లో ఒక షెడ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.తదుపరి సి టి ఆర్ ఐ ప్రవేశ పెట్టిన ఎఫ్‌సీజీ-11 పొగాకు పంట ను పరిశీలించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థుల చే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం ఎస్.సి,ఎస్.టి సబ్ ప్లాన్ నిధుల నుంచి 500 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో జంగారెడ్డి గూడెం టొబాకో బోర్డ్ రీజినల్ మేనేజర్ ప్రసాద్ బాబు,శాస్త్రవేత్తలు కస్తూరి, సరళ, సి టి ఆర్ ఐ హెడ్ సుబ్బయ్య,అశ్వారా వుపేట వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న అసిస్టెంట్ ఫామ్ మేనేజర్ ఫామ్ మేనేజర్ జయకృష్ణ, రమేష్, ప్రభు, ఉత్తమ రైతులు గద్దె లక్ష్మణ రావు,తెల్లం.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యను పేద విద్యార్థులకు దూరం చేసిన ముఖ్యమంత్రి జగన్

**శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ నేతలు**



గోరంట్ల, ఫిబ్రవరి 8, మనం న్యూస్: వైసీపీ మూడునర్రేళ్ళ పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ...పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు డి ఆర్ ఓ కొండయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... సంపన్న వర్గాలతో సమానంగా బడుగుబలహీన వర్గాల వారందరికీ కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యను అమలు చేసిందని,ఐదేళ్లలో బీసీ,ఎస్సి,ఎస్టీ వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు 10 లక్షల చొప్పున రూ 364 కోట్లు ఆర్థిక సహాయం అందించామని,అప్పటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా 20 లక్షలతో విదేశీ విద్యా అందిస్తామని హామీ ఇచ్చి, మెనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు..గత ప్రభుత్వం వేల మందికి విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లు ఖర్చు పెట్టినా ఎలాంటి ప్రచారం చేసుకోలేదు.కానీ నేడు 213 మందికి రూ 19 కోట్లు ఖర్చు చేస్తే దానికి 20 కోట్లతో ప్రకటనలిచ్చారు..జగన్ రెడ్డి అంబేద్కర్ పేరును కూడా తీసివేసి నిస్సిగ్గుగా తనపేరు పెట్టుకున్నారని విమర్శించారు.. ఈకార్యక్రమ ంలో శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి బోయ సాధికారత అధ్యక్షులు బి రామాంజనేయులు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కొడపగాని పల్లి శివ, జిల్లా వాల్మీకి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బండ్లపల్లి రాజు , పుట్టపర్తి నియోజకవర్గం యువత ప్రధాన కార్యదర్శి మనోహర్( మాల) కప్పల బండ సర్పంచ్ పెద్దన్న, యనమలపల్లి శీనన్న, పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి రామచంద్ర , నారేపల్లి పెద్దలప్ప కర్ణాటక నాగపల్లి శ్రీరాములు,బి నవీన్ కుమార్ ,ధూపం పల్లి కేశప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, గోరంట్ల మండల టిడిపి నాయకులు వాల్మీకి బోయ సాధికారత సమితి రాష్ట్ర మెంబర్ బెల్లాలచెరువు చంద్ర, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుమాల జయరామ్, దేవాంగం శ్రీనివాస్,మామిడికాయల హరిప్రసాద్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



గార్లదిన్నె, ఫిబ్రవరి 8, మనం న్యూస్: మండలంలోని రైతు లు రబీ సాగు చేస్తున్న పం టలను ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా చేసుకోవాలని డీఏఓ శ్రీ.చంద్ర నాయక్ పేర్కొన్నారు. మండలం పరిధిలో నీ తీమ్మంపేట, పాపెంపల్లి మరియు శిరివరం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటల ఈ క్రాప్ బుకింగను బుధవారం డీఏఓ శ్రీ.చంద్రనాయక్ తనిఖీ చేసారు. ఈ సంద్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ వేరుశ నగ పంట సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. ఆర్ బీ కే సిబ్బందికి రైతులందరికీ ఈ క్రాప్ బుకింగ్ ఈ కేవైసీ చేయాలనిమండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ గుల్ ఫరేశా మరియు ఎంపీ ఈఓ లలిత,రైతులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాల్లో నంబర్ వన్‌గా కార్గిల్ జెమిని ప్యూరిట్ ఆయిల్




గాంధీనగర్, ఫిబ్రవరి 8, మనం న్యూస్: ప్రముఖ వంటనూనెల ఉత్పత్తి సంస్థ కార్గిల్ తమ జెమినీ ప్యూరిట్ ను ఏపీ, తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసినట్లు కార్గిల్ ఫుడ్ ఇంగ్రీడియెంట్స్ దక్షిణాసియా కన్స్యూమర్ బిజినెస్ లీడర్ అవినాష్ త్రిపాఠీ తెలిపారు. బుధవారం బందర్ రోడ్డులోని ఓ హోటల్లో జెమిని ప్యూరిట్ బ్రాండ్ అయిల్ ను లాంఛనంగా మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేత గుర్తించబడిన కన్స్యూమర్ వాయిస్ సంస్థ నెంబర్ 1 సన్ ఫ్లవర్ నూనెగా ప్యూరిట్ ను గుర్తించిందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఈ బ్రాండ్ విస్తరణకు ఇటీవలనే నెల్లూరు వద్ద సొంతం చేసుకున్న ఫెసిలిటీ మద్దతు అందించనుందని, గత సంవత్సరం డిసెంబర్ నుంచి అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇది మార్కెట్లో వినియోగదా రుల అవసరాలను తీర్చనుందని అవినాష్ చెప్పారు. అనంతరం కార్గిల్ ఫుడ్ ఇంగ్రీడియెంట్స్ సౌత్ ఆసియా మార్కెటింగ్ అండ్ ఇన్సైట్స్ లీడర్ సుబిన్ శివన్ నెంబర్ వన్ సన్ ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ గా గుర్తింపబ డిన జెమినీ వారసత్వమైన స్వచ్ఛత, తాజాదనం, పోషకాలను దక్షిణ భార తదేశంలో లక్షలాది గృహాలకు చేరువ చేయాలనుకుంటున్నామని అన్నారు. దక్షిణాది వినియోగదారులు, ప్రత్తేకంగా ఆంధ్రప్రదేశ్ గృహిణుల ఆదరాభి మానాలను జెమిని ప్యూరిట్ సాధించగలమని సుబిన్ శివన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

కాశ్రేనికొన, ఫిబ్రవరి 8, మనం న్యూస్: కాశ్రేనికొన మండల పరిధిలోని దొంతికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లాడి లోవరాజు 9 వ తరగతి చదువుతూ గరగ నృత్యం నేర్చుకొన్నాడు రిపబ్లిక్ డే జనవరి 26 తేదిన మన దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శకటము నందు గరగ నృత్య బృందంలో పాల్గొని తన ప్రతిభ కనబరిచాడు దీనిలో భాగంగా ప్రతిభ కలిగిన కళాకారుడు మల్లాడి లోవ రాజు ను పాటశాల అవరణలో ప్రధానోపాధ్యాయులు వై చంద్ర శేఖర్,స్టాఫ్ సెక్రటరీ బి వి లక్ష్మన్ జీ ఉపాధ్యాయులు డి వి నారాయణ,వేణు గోపాల్, గోపాలకృష్ణ,వర్మ తదితరులు బుధవారం సన్మానం చేసి మెమొంటోను అంద జేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బీజేపీ మండల సమావేశం



కాట్రేనికోన, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరు అగ్రహారం గ్రామంలో మండల అధ్యక్షుడు మట్ట సూరిబాబు ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమ పాల్గొని కేంద్రము ప్రవేశపెట్టిన పథకాల కోసం వివరిస్తూ మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో శక్తి కేంద్రాలు బూత్ కమిటీలను బలోపేతం చేస్తూ కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు జిల్లా ఉపాధ్యక్షులు గొలకోటి వెంకటరెడ్డి మరియు గ్రంధి నానాజీలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ప్రతీ కార్యకర్త ప్రజల పక్షాన నిలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తలంక వెంకట నారాయణ సురేష్ మట్ట శివకుమార్ రేలంగి సత్తిబాబు మోకా నారాయణమూర్తి మట్ట సురేష్ పాలెపు రామకృష్ణ చెరుకు రాంబాబులు పాల్గొన్నారు

## బాల బాలాజీ సన్నిధిలో గోమాతకు శ్రీమంతం



మామిడికుదురు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో బుధవారం ఉదయం గంటలు9-30 నిమిషములకు గోమాతకు శ్రీమంతం నిర్వహించినారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం కే టి నాగ వర ప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పెదమల్లు ఉషారాణి బత్తుల విజయ గంగారత్నం కొమ్ముల సూరిబాబు మద్దాలి తిరుమల సింగరాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు.

## ప్రెస్ క్లబ్‌లో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీ ఆవిష్కరణ

- కార్యక్రమానికి హాజరై ఐజేయూ అద్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి
- కె. శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా డైరీని అందుకున్న ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి కృష్ణాజిల్లా అద్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): విజయవాడ ప్రెస్ క్లబ్‌లో యూనియన్ రాష్ట్ర డైరీ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా హాజరైన ఐజేయూ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఆత్మీయ అతిథిగా హాజరైన ఐజేయూ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు. సభాధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్. జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించిన హేమాహేమీలు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ అర్బన్ ప్రెసిడెంట్ చావా రవి, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చలపతి రావు,కార్యదర్శి వసంత్ తదితర కామ్రేడ్ పెద్దలు, మిత్రులు.

## ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి..

### ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



కాట్రేనికోన, ఫిబ్రవరి 8, మనం న్యూస్: మార్చిలో జరగబోయే పరీక్షలలో ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని శ్రీ విజయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి పద్మరాజు విద్యార్థులను కోరారు బుధవారం స్థానిక శ్రీ విజయ జూనియర్ ఒకేషన్ కళాశాల నందు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఇంటర్మీడియట్ లో ఒత్తిడిని తట్టుకొని ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా ఉత్తమ మార్కులను సాధించవచ్చునని అన్నారు ఉత్తమ ఫలితాలు సాధించే వారికి కళాశాల తరుపున ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విదేశీ విద్య పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు

# రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): కొండపల్లి మున్సిపాలిటీ లో జరిగిన కార్యక్రమంలో బడుగు బలహీనవర్గాలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల్లో ప్రతిభవంతు లైన విద్యార్థులను విదేశాల్లో చదువుకున్నందుకు వీలుగా గత తెలుగుదేశం ప్రభుత్వంలో విదేశీ విద్య పథకాన్ని ప్రారంభించాయి. 2013 లో ప్రారంభమైన ఈ పథకం కొనసాగుతూ వచ్చింది. గతంలో తెలుగుదేశం గవర్నమెంట్లో 2014 నుండి 2019 సంవత్సరంలో మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు చెందిన సుమారు 4923 మంది విద్యార్థులను ఒక్కొక్క విద్యార్థికి సుమారు రూ 10 లక్షలు చొప్పున రూ 364.98 కోట్ల రూపాయలు మొత్తం చెల్లించడం జరిగింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విదేశీ విద్య పథకాన్ని గత మూడు, నాలుగు సంవత్సరాలుగా నిలిపివేయడం జరిగింది. పైగా 2018 -19 విద్యా సంవత్సరంలో విదేశీ విద్య పథకం ద్వారా విదేశాల్లో చదువుకున్న వారికి రెండో విడత సొమ్ము చెల్లించకుండ ఇబ్బంది పెట్టినట్లు తెలుస్తుంది. అలాగే తెలుగుదేశం గవర్నమెంట్లో టాప్ 500 కాలేజీల్లో అవకాశం ఉంది కానీ ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి గవర్నమెంట్ క్యుఎస్ 200 అని నిబంధనలు పెట్టి లబ్ధిదారులను కుదించడం జరిగింది. అదేవిధంగా గత ప్రభుత్వం హ్యాంలో 4923 మంది లబ్ధిదారులు చేకూర్తే దాన్ని తప్పుబడుతూ కేవలం 2013 మందికి రూ 19 కోట్ల చెల్లించడానికి గొప్పగా చెప్పుకోవడం విడ్డురంగా ఉంది రూ 19 కోట్ల విదేశీ విద్య కోసం చెల్లించడం కోసం తన సాక్షి పత్రికలో 20 కోట్లు ప్రచారం చేయడంతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పత్రిక ప్రకటనలో గత ప్రభుత్వ విధానాలను విమర్శించడం జరిగింది. అందుకు రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ తరపున ప్రతి ఒక్కరు కలెక్టరేట్లను ప్రతి ఒక్క మండల హెడ్ క్వార్టర్స్ లోనూ అంబేద్కర్ కి వినతిపత్రం సమర్పించి ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కొండపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి మురళీమోహన్, మైలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో రాష్ట్ర సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి పార్టీ ప్రెసిడెంట్ చుట్టుకుదురు శ్రీనివాస్ రావు, మిక్కిలి విజయ్ కుమార్, పులి దాసు, మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బెనర్జీ, నెహ్రూ, నూతక్కి సునీల్, ప్రేమానందం, గరికిపాటి రమేష్, మాతంగి రమేష్, పెసరమల్లి చిన్న బాబు, నల్లమోతు గిరీష్, కోట్ల రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల పేద విద్యార్థులకు తీరని అన్యాయం

కలిదిండి, ఫిబ్రవరి 8, మనం న్యూస్: దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని కలిదిండి మండలం టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూరెళ్ల ఏడుకొండలు ఆరోపించారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండిలో వైసీపీ పాలనలో దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ కలిదిండి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, నల్ల బ్యాడ్జీలతోటిడిపి పార్టీ నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జోగిరాజు, ఏడుకొండలు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తేజోమణి కు వినతి పత్రాన్ని టిడిపి పార్టీ నాయకులుఅందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జోగిరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మూడున్నర మూడున్నర వైసిపి పాలనలో విదేశీ విద్యా పథకం కనుమరుగు కాబోతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 4990 కల్పించక, వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఇప్పుటి వరకు కేవలం 213మందికి మాత్రమే ఇచ్చి వైసిపి పాలనలో దళిత బడుగు బలహీన వర్గాల పేద విద్య 4990 మంధికి కల్పించగ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఇప్పటివరకు కేవలం 213 మందికి మాత్రమే ఇచ్చి వైసీపీ పాలనలో దళిత బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ గూడవల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ సభ్యులు లంకా రత్న రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అడ్డాజు శ్రీనివాసరావు, ఐ టి డి పి నాయకులు మేక విజయ్, తెలుగుదేశం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళరాజు, రైతు సాధికార సమితి సానబోయిన విష్ణుమూర్తి, నియోజకవర్గ నాయకులు పాల్ రాజు, క్రాంతి సుబ్బారావు , ఎస్సీ సెల్ నియోజవర్గ నాయకులు జాన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కర్లపొదుర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీలకంఠం డిమాండ్



డుంబ్రిగుడ (ముంచింగిపుట్టు), ఫిబ్రవరి 8, మనం న్యూస్: కర్లపొదుర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీలకంఠం డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు కర్లపొదర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి అక్కడ సమస్యలు గ్రామస్థులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీలకంఠం మాట్లాడుతూ గ్రామంలో కనీస సౌక ర్యాలు శూన్యమని పాఠశాల భవనం శిధిలావస్థలో ఉందని, అలాగే అంగ న్వాడి భవనం అసలు లేదన్నారు. మంచినీరు, రహదారి, డ్రైనేజీ, సిసి రోడ్లు వంటి సమస్యలు గ్రామస్థులకు పట్టి పీడిస్తుందన్నారు. అలాగే ఈ గ్రామానికి వెల్లే రహదారి కాలువకు వెంటనే బ్రిడ్జి లేక గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నరాని వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి అని చెప్తున్న వైసిపి ప్రభుత్వం, వైసిపి నాయకులు, ప్రజాప్రతి నిధులు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమ య్యారని ఈ గ్రామంలో ఉన్న సమస్యలు చూస్తేనే తెలుస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మం జూరు చేసిన గృహాలకు వెంటనే బిల్లులు చెల్లించాలని అన్నారు. గిరిజనుల మీద చిత్తశుద్ధి ఉంటే ఈ గ్రామానికి వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తుల తరుపున కాంగ్రెస్ పార్టీ ద్వారా భారీ ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అరకు నియోజక వర్గం కార్యాలయం ఇన్చార్జి సీనియర్ నాయకుడు జంపరంగి వెంకట్ బాబు, కొర్రా రామదాసు, వంతాల బాలు, వంతాల దనుర్జయ్, ఎస్ సురేంద్ర, ఎస్ రామకృష్ణ, కొర్రా గణపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నెరవేరిన దశాబ్దాల కాలం నాటి కల

తాళ్లపూడి, ఫిబ్రవరి 8, (మనం న్యూస్): ఒకటి కాదు రెండు కాదు దాదాపు 15 సంవత్సరాల నాటి నుండి మట్టి, బురద దారుల్లో నడిచి అలసిపోయిన తాళ్ళపూడి మండలం అన్నదేవరపేట ఇందిరా కాలనీ వాసుల రహదారి కల తీరనుంది. స్థానిక మంత్రి డా. తానేటి వనిత ఆశీస్సులు, జెడ్పి చైర్మన్ కౌరు శ్రీనివాస్ సహ కారంతో తాళ్ళపూడి మండల జెడ్పిటిసి, జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ ల కృషి కి ఫలితంగా 60 లక్షల రూపాయల వ్యయం తో చిన్న చిన్న విధుల్లో సైతం సిసి రోడ్లు రూపుదిద్దు కోనున్నాయి. ఈ మేరకు జెడ్పి వైస్ చైర్మన్ శ్రీలేఖ బుధవారం సిసి రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయ కులు, సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీ కృష్ణ దేవరా యలు మంత్రి వణితకు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కౌరు శ్రీనివాసులు కు ధన్యవాదాలు తెలిపారు. అన్న దేవ రపేట చరిత్రలో వైకాపాకు ఓ మైలు రాయి అన్నారు. సర్పంచ్ ఎలిపే సుధా రాణి రాజు దంపతులు మంత్రి ఉదార తకు కృత జ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మినీ కళ్యాణ మండపానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింద న్నారు. వైకాపా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు గర్భపు ఈశ్వర్, ఎంపిటిసి వూటల స్వరాజ్యా లక్ష్మి నందా దంపతులు, నూతంగి సురేష్, వార్డు మెంబెర్లు గణేష్, వైకాపా అభిమానులు జగపతి, దేశబత్తుల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం - పెట్రేగిపోతున్న అగ్రి మాఫియా..

- పల్నాడులో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల బ్లాక్ మార్కెట్
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారావు



గుంటూరు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్ బ్యూరో): పల్నాడు జిల్లాలో నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, ఆఖరికి యూరియా బ్లాక్ మార్కెట్ అన్నిటికీ పల్నాడే ముందు వరుసలో ఉంటుందని, అధికారుల నిర్లక్ష్యం వలన, పల్నాడు జిల్లాలో అగ్రి బిజినెస్ మాఫియా చెలరేగి పోతుందని బిజెపి కిసాన్ మోర్చా కన్వీనర్, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి వై.వి.సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లే అగ్రి మాఫియా పెట్రేగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు చూసినా, ఎక్కడ చూసినా నకిలీలు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందు లు, నాణ్యతలేని విత్తనాలు, నాణ్యతలేని పురుగు మందులు, ఇవి చాలవు అన్నట్లు ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ లలో పల్నాడు జిల్లానే మొదటి స్థానంలో ఉండటం బాధాకరమైన విషయం అని వై.వి.సుబ్బారావు అన్నా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని, రైతులకు సరైన ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధరకు నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన పురుగుమందులు, తూకము కరెక్ట్ గా ఉండే నాణ్యమైన ఎరువులను అధికారులు రైతులకు అందించాలని వైవి సుబ్బారావు అధికారులకు విన్నపముతో కూడిన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చెబుతున్నట్టుగా రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎంతో చేకూరుతుందని చెప్తున్నారు.. కానీ ఆశించినంత మేరలో రైతులకు లబ్ధి చేకూరడం లేదని వై.వి.సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాటలు అన్నీ కూడా కాగితాలకే పరిమితమైనయని కేంద్ర స్థాయిలో ఏ పని కూడా సరిగా జరగడం లేదని, ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ వ్యాపారస్తులకు సరైన ఆదేశాలు ఇస్తూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు, సరైన ధరకు ఎరువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వై.వి.సుబ్బారావు వ్యవసాయ అధికారులను కోరారు.


## చింతపల్లి ఆసుపత్రిలో పీఎం చేయడానికి పర్మినెంట్‌గా ఒకరిని పెట్టండి

- గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు డిమాండ్

గూడెంకొత్త వీధి, ఫిబ్రవరి 8, (మనం న్యూస్): చింతపల్లి,జికెవీధి మండలాలలో వివిధ కారణాల వల్ల మరణించిన వారికి పిఎం (పోస్ట్ మర్టంన్) చేయటానికి పర్మినెంట్ గా ఒకరికి, ప్రభుత్వం నీయమించాలని జి కే వీధి మండలానికి చెందిన గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాఎంపిటిసి మాట్లాడుతూ చింతపల్లి ,జికెవీధి మండలాలలో వివిధ కారణాల వలన మరణించిన వారికి పి ఎం చేయడానికి ప్రైవేట్ వ్యక్తి ద్వారా పి ఎం చేయించడం జరుగుతుందని. దీనికై అతను బారీగా డబ్బులు డిమాండ్ చేస్తు న్నారని, తప్పని పరిస్థితిలో అతనికి ప్రాధే యపడితే 4నుంచి5వేలు తీసుకుంటున్నాడని అలాగే బాడీ తీసుకు వెళ్లాలిఅంటే 5నుంచి10వేలు వాహనంకి ఇవ్వాల్సివస్తుదని.ఒక వ్యక్తి పి ఎం చేయడానికి మొదలుకొని మొత్తం ఖర్చు 20వేలుపైబడి అవుతుందని. దీని కారణం తో పేదప్రజలు, చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావూన, చింతపల్లి ఆసుపత్రిలో పి ఎం చేయడానికి పర్మినెంట్ గా ఒకరికి, అలాగే వాహనం కూడా నియమించాలని కోరారు. ఈ విషయంపై ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తక్షణమే స్పందించాలని ఆయన తెలిపారు.



## ఆకులూరులో జీలుగు కల్లు తాగి వ్యక్తి మృతిపై ఎంపీడీఓ విచారణ




గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8, (మనం న్యూస్): పాడేరు ఐటిడిఎ పిఓ ఆదేశ అనుసారం గూడెం కొత్త వీధి మండలం, గాలికొండ పంచాయతీ ఆకులూరు గ్రామంలో ఎంపిడిఓ ఉమామేశ్వరరావుపర్యటించారు. ఆ గ్రామంలో నలుగురు గిరిజనలు జీలుగు కళ్ళు తాగి అశ్వాస్తకు గురి అయిన సందర్భంగా విచారణ చేయుటకు, గ్రామపంచాయతీ కార్యదర్సులు, వాలంటీర్స్ వెళ్లి ఎంక్వరీ చేశారు. అందులో పాంగి లోవరాజు (25) అను వ్యక్తి చింతపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూమరణించినట్లు , పాంగి రామదాసు (50) నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు, కొర్ర దాలిమ్మ (35), కొర్ర బొందు (35) వీరు ఇరువురు ఒరిస్సా కు చెందినవారు కాగా, వాళ్ళు ఒరిస్సాకు వెళ్లినట్లు ఆ గ్రామస్థులు తెలియజేసారన్నారు.చనిపోయిన పాంగి లోవరాజు కి భార్య పాంగి సుమిత్ర (22), ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారని. ఆవిడకు వితంతు పెన్షన్, వైస్సార్ భీమా, జాబ్ కార్డు ద్వారా ఏమైనా లబ్ది చేకూరావలసినవి ఉంటే అవి తనకు తప్పకుండా అందేవిధముగా చూస్తాము అని చెప్పడం జరిగిందని ఎంపిడిఓ తెలిపారు..

## జగనన్న మా జీతాలు మాకు ఇవ్వండి అన్న



తాళ్లపూడి, ఫిబ్రవరి 8, (మనం న్యూస్): ఉద్యోగులంటేనే కచ్చితమైన ప్రణాళిక లు వేసుకొని, జీతం తో జీవితాన్ని గడిపే జీవులు. జగనన్న ప్రభుత్వం లో ఈ నెల 8 వ తేదీ వచ్చినప్పటికీ ఇంకా 20 శాఖలలో జీతాలు రాక, ఈ.ఎమ్.ఐ లు కట్టలేక, రెంట్ లు, పిల్లల ఫీజులు, సామాన్య ఖర్చులు చెల్లించుకోలేని పరిస్థితి ఉద్యోగులకు ఏర్పడింది అని గోపాల పురం తాలూకా జె.ఏ.సి చైర్మన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వర రావు అన్నారు. ప్రతీ నెలా 5 వ తేదీ కి వచ్చే జీతం ఈ నెల ఇంకా రాలేక పోవడం వలన ఉపాధ్యాయ, ఉద్యోగుల బ్యాంకు చెక్ లు బౌన్స్ అవుతున్నాయని అన్నారు. వెంటనే దీని పై సత్వర చర్యలు చేపట్టాలి అని, జీతాలు 1వ తేదీనే ఇచ్చే చట్టం అమలు చేయాలి అని అన్నారు. ఇప్పటికి యాప్ ల కష్టాలు, హాజరు కష్టాలు, ఆ పై సకాలం లొ జీతాలు రాణి పరిస్థితి అన్నీ ఒకే సారి ఉపాధ్యాయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి అని అన్నారు. తక్షణమే అన్ని సమస్యలను పరిష్కరించాలని జోడాల అన్నారు.

## షెడ్యూల్ కులాల పథకాల నిర్వీర్యంపై నిరసన



రెడ్డిగూడెం, ఫిబ్రవరి 8, (మనం న్యూస్): గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేపట్టిన ఎస్సి లకు సంబంధించిన 27రకాల పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేయడమే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకంను నాలుగు సంవత్సరాలు నిర్వీర్యం చేసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరును తొలగించి జగనన్న విదేశీ విద్య గా పేరు మార్చటానికి నిరసిస్తూ రెడ్డిగూడెంలోని ప్రధాన కూడలిలో నిరసన తెలిపిన అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు గార్ల విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ పాల్ కు వినతి పత్రం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జానాలపాటి వేణుగోపాల్ , రమేష్ రెడ్డి, రెడ్డిగూడెం మండల తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు అయ్యంకి బాలస్వామి, రెడ్డిగూడెం మండలం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాకర్ల సువర్ణ రాజు తెలుగుదేశం పార్టీ నాయకులుఅశోక్ రెడ్డి, డేవిడ్ రాజు, రామ్మోహన్ రెడ్డి, రూబెన్, బాలకృష్ణ, జగదీష్, అరుణ్,వలీ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఆధార్ అప్డేట్ క్యాంపులు

కాట్రేనికోన, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): కళాశాలలో చదువు కుంటున్న విద్యార్థులు కొరకు ఆధార్ కార్డులో వివరాలు (మెండేటరీ బయోమెట్రిక్ అప్డేట్) ఉచితంగా చేసేందుకు కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలు రెండవ రోజు బుధవారం కూడా కొనసాగాయి కాట్రేనికోన సిద్ధార్థ డిగ్రీ కాలేజీ, శ్రీవిజయ జూనియర్ కాలేజీ లలో ఆధార్ క్యాంపు లు నిర్వహించారు విద్యార్థులు తమ వివరాలు నమోదు చేయిం చుకున్నారని క్యాంపు నిర్వాహకులు తెలిపారు. కాట్రేనికోన, పల్లంకుర్రు సచివాలయంల డిజిటల్ అసిస్టెంట్‌లు వి సుధీర్ కుమార్, బి సునీల్, వాలంటీర్‌లు ఎస్ ప్రహర్ష శివాని, అజయ్‌లు క్యాంపులో సేవలు అందించారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాప కులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు

**- టీటీడీ జేఈవో వీరబ్రహ్మం**



ఒంటిమిట్ట, ఫిబ్రవరి 8, మనం న్యూస్: శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు బుధవారం నాడు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం టీటీడీ సిబ్బంది అన్ని శాఖల వారు ఈరోజు కళ్యాణ వేదిక వద్ద ఏర్పాట్లను ఏ విధంగా జరిపించాలి అన్నదానిపై చర్చించారు. శ్రీరామనవమి పౌర్ణమి కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తుండడంతో కళ్యాణ వేదిక వద్ద ఏర్పాట్లను ఏ విధంగా కొనసాగించాలా అన్నదానిపై టీటీడీ అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికాబద్ధంగా



నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని వారికి సరైన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల నీటి సదుపాయము ప్రసాదాలు పంపిణీ కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు ముత్యాల తలంబ్రాల కౌంటర్లు మరియు వైద్య సదుపాయాలు కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా బైపాస్ ద్వారా వాహనాలు వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వీఐపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, భారీగా తరలివస్తుండడంతో వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని టిటిడి జెఈఓ వీరబ్రహ్మం అధికారులకు తెలిపారు. పోలీస్ శాఖ వారు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సమస్యలు రాకుండా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పోలీసులు పగడ్బందీగా కళ్యాణోత్సవం జరిపించేందుకు అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఐ పురుషోత్తమ రాజు ఒంటిమిట్ట ఎస్సు మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి టీటీడీ అన్ని శాఖల అధికారులు ఒంటిమిట్ట డిప్యూటీ ఈవో నతేష్ సూపర్డెంట్ వెంకటేశయ్య మరియు ఒంటిమిట్ట పోలీసుల వారు పాల్గొన్నారు.

## టీడీపీకి పట్టుకొమ్మలు తెలుగు యువత



గాలివీడు, ఫిబ్రవరి 8, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీకి తెలుగు యువత పట్టు కొమ్మ లాంటి వారిని, వారు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ప్రసాద్ బాబులు పేర్కొన్నారు. బుధవారం గాలివీడు మండల కేంద్రంలో తెలుగు యువత నాయకుడు అంజి ఏర్పాటుచేసిన స్వీట్ హోమును వారు ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వశక్తితో పైకి రావడం ఎంతో ఆనందించదగ్గ విషయమని కొనియాడారు. యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏది ఉండదని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పైన తెలుగు యువత నిరంతరం పోరాటం చేస్తున్నదని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వెంకటనారాయణ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సర్పంచ్ పార్థసారధి రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మోపురి రమణయ్య ,మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి భద్రప్ప నాయుడు మాజీ వరక్స్ బోర్డ్ నెంబర్ మహబూబ్ బాషా టిడిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, రాఘవులు , ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 8, మనం న్యూస్: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్. విజయ ప్రతాప్ రెడ్డి జిల్లాలో రెండు రోజులు పర్యటించి బుధవారం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్. విజయ ప్రతాప్ రెడ్డి జిల్లాలో గత రెండు రోజులుగా వివిధ మండలాలలోని చౌకదుకాణాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎంఎల్ఎస్ పాయింట్స్, వసతి గృహాలను విజిట్ చేసి అక్కడ గుర్తించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని ఆయన జిల్లా కలెక్టర్ కు తెలిపారు.



# ప్రజల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కల్పించాలి

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



రాయచోటి, ఫిబ్రవరి 8, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధారణ మరియు డ్రంకన్ డ్రైవ్ పై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ గారు . జిల్లావ్యాప్తంగా హెల్మెట్, సీట్ బెల్ట్ లేని వారిపై, డ్రంకన్ డ్రైవ్ వారికి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 1860 ఈ చలానాలను నమోదు చేసి 06 డ్రంకన్ డ్రైవ్ కేసులను నమోదు చేశారు ఒక క్షణం చిన్న ఏమరపాటు మనపై ఆధారపడిన కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తుంది. కొంచెం దూరమే కదా అని ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ను, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ విస్మరిస్తే తిరిగి కోలుకోలేనంతగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కనుక రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఎంతో విలువైన ప్రాణాలను సురక్షితంగా కాపాడుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు . రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిని గుర్తించి, వారిని నిలువరించి, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకపోవడం వల్ల జరిగే పరిణామాలు, ఎదురయ్యే ప్రమాదాలు, దాని పర్యావసనం మనపై ఆధారపడిన కుటుంబం ఎదుర్కొనే ఇబ్బందులను గూర్చి అవగాహన కల్పిస్తూ మితిమీరిన వేగం, నిర్లక్ష్య పూరిత వాహన డ్రైవింగ్ ఎల్లవేళలా ప్రమాదమని జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు. ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నేటి కాలంలో సంభవిస్తున్న మరణాలను పరిశీలిస్తే రహదారి ప్రమాదాలలో చనిపోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కొంచెం దూరమే కదా అనే నిర్లక్ష్యంతో హెల్మెట్ వాడకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు తలకు తీవ్ర గాయమై మరణించిన వారు అనేకమంది. అంతేకాక చనిపోతున్న వారిలో అధిక శాతం మంది యువత ఉండడం చాలా బాధాకరం. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వలన రహదారి ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రాణాలు పోగొట్టుకోకుండా సురక్షితంగా బయటపడిన సంఘటనలు అనేకం నిత్యజీవితంలో చూస్తున్నాం. కనుక ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్ట్ అత్యవసరమని తెలిపారు. అంతేకాకుండా ఆఫీసులకు, విద్యాలయాలకు, కళాశాలలకు వెళ్లే వారంతా అనుకున్న సమయం కన్నా కొంచెం ముందుగా బయలుదేరితే సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనం గడపగలరని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని, ఎస్పీ గారు తెలిపారురహదారి ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించని వారికి గత వారం రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 1860 ఈ చలానాలు వేసారు . అందులో హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై 1696 ఈ చలానాలు , సీట్ బెల్ట్ ధరించకుండా వాహనం నడుపుతున్న వారిపై 164 ఈ చలానాలు నమోదయ్యాయి. గత వారం రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 1860 ఈ చలానాలు నమోదుచేసి వారి వద్ద నుండి 1,86,000/- రూపాయల జరిమానా విధించి, 6 డ్రంకన్ డ్రైవ్ కేసులను నమోదు చేశారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**- కార్యకర్తలే జనసేన బలం**

**- జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ**

**- మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రమాదవశాత్తు మరణించిన ఇబ్రహింపట్నం మండలం, తుమ్మల పాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కీ'శే రెడ్డి రంగారావు కుటుంబానికి జనసేన పార్టీ తరుపున బుధవారం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ), జిల్లా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో రూ 5 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలే జనసేన పార్టీకి బలమని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా మని, ఎలాంటి కష్టం వచ్చినా కార్యకర్తలను ఆదుకునేందుకు జనసేన పార్టీ ఎప్పుడు ముం దుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ, జనసేన పార్టీ నాయకులు చెరు కుపల్లి సురేష్ ఇతర నాయకులు అధిక సంఖ్య లో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కోర్రాయిలో మెగా వైద్య శిబిరం

**46 మందికి వైద్య చికిత్సలు**



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 8, మనం న్యూస్: మండలంలోని కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల కోర్రాయి సబ్ సెంటర్ కేంద్రంలోని బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హెల్త్ సూపర్వైజర్ ఎంపీహెచ్వో పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి హాజరైన వైద్యాధికారిని కామెడీ కరుణ హాజరైన వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందించి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందిన నిర్లక్ష్యం వహించకుండా వైద్య సిబ్బందిని ఆశ్రయించి చికిత్సలు అందిపుచ్చుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆమె సూచించారు. అదేవిధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహార అలవాట్ల ద్వారా. సోకే వ్యాధులను అదుపు చేయడానికి వీలుగా తమ సిబ్బంది నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ఆశ్రయించి చికిత్సలు అందిపుచ్చుకోవాలన్నారు. అలాగే భోజన సమయాల్లో కాశి చల్లార్చిన నీటిని వినియోగించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది జానికమ్మ, ఆశ వర్కర్లు ఎంత అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్థిక సహాయం



బంగారుపాళ్యం, ఫిబ్రవరి 8, మనం న్యూస్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం టౌన్ నెహ్రు వీధి లోని జి ఆర్ ఏ ఎస్ గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయ ఆవరణలో అధ్యక్షులు శేషాద్రి గారి జన్ ఆధ్వర్యంలో చిత్తూరు రీడ్స్ ఎస్.సంస్థ అధ్యచులు మా గురువు గారు ఐనటువంటి లేట్ శ్రీ లూథెర్ స్టీఫెన్స్ గారి జ్ఞాపకార్థం 25 మంది (వికలాంగులకు దివ్యంగులకు) ప్రత్యేక ప్రతిభావంతులకు వేల రూపాయలు 2000/- విలువగల నిత్యావాసర వస్తువులు బియ్యం, గోదమ పిండి, చెక్కెర, వంట నూనె, ఉప్పు, కందిపప్పు, దోమల కాయలె బాక్స్ , మహిళలకు కేర్ ఫ్రీ మొదలగు వస్తువులు ఉచితంగా అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసి న వారు తాసిల్దార్ కె. బెనెరాజ్ గారు మాట్లాడుతూ గ్రేడ్స్ సంస్థ వికలాంగులకులు చేస్తున్న సాయం అభినంద నీయమ్ అన్నారు. సీఐ. నర్సింహారెడ్డి గారు హాజరై మాట్లాడుతూ గ్రేడ్స్ సంస్థ గత 20 సంవత్సరాలుగ సేవ కార్యక్రమాలు చేయడం, ఈరోజు నేను బంగారుపాళ్యం పంచాయతీ సెక్రటరీ శ్రీ శంకరయ్య, మాజీ సర్పంచ్ శ్రీకృష్ణమూర్తి గారు గ్రేడ్స్ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. ఇండియా ఎస్సీ ఎస్టీ. ఐక్య వేదిక కన్వీనర్ శ్రీ మునస్వామి గారు హాజరై వికలాంగుల కార్యక్రమం లో నన్ను ఆహ్వానిశీచి నందుకు ధన్యవాదులు తెలిచేశారు. కోఆప్టెడ్ మెంబెర్ శ్రీ ఫైరోజ్ గారు హాజరై గ్రేడ్స్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు. గ్రేడ్స్ స్టాఫ్ గోవిందు, వాలం టీర్స్ హేమ, మౌనిక,ఆసియ భాను, భువన పలువురు అధికారులు గ్రేట్ సచిన్ సమస్య అధికారులు వికలాంగులు పాల్గొన్నారు.

## నేడు దామనాపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

**మధ్యాహ్నం రింతాడలో గృహ సారథుల సమావేశ కార్యక్రమం**

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): నేడు దామనాపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం రింతాడలో గృహసారథులు, వాలంటీర్లు సమావేశం జరుతుందని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కారయక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కోటగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక అతిథిగాహాజరవుతారని ఆయన అన్నారు.

## రాజ్యసభ అధ్యక్ష పీఠంపై ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డికి బుధవారం అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం లభించింది. అధ్యక్ష పీఠంపై కూర్చొన్న విజయసాయిరెడ్డి సభా కార్యకలాపాలను సజావుగా నడిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చలో పలువురు ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించారు. అంతకు ముందు గత ఏడాది ఆగస్టులో జరిగిన వర్షాకాల సమావేశాల్లో విజయసాయిరెడ్డి మొట్టమొదటిసారిగా అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం దక్కించుకున్నారు.

## కొండరెడ్ల కుటుంబానికి జీవనోపాధికి సహాయం చేసిన పీఓ వెంకటరమణ



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 8, మనం న్యూస్: అల్లూరిసీతారామరాజుజిల్లా వి.ఆర్.పురం మండలం గొందూరుగ్రామానికి చెందిన సూట్రు రంగారెడ్డి, కోండ్ల రాజశేఖర్ రెడ్డి,కుటుంబాల వారికి గత రెండు సంవత్సరాల క్రితం అప్పటిఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆకుల వెంకటరమణ చింతూరు మండలం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా పెట్రోల్ బంకు సమీపంలో సుమారు నాలుగు సెంట్లు భూమి వారికి కల్పించి వారి జీవన ఉపాధి కోసం వారి చేత అరకులోయి కాపీ భోజనం హోటల్ బొంగు చికెన్ తయారీ హోటల్ ను ప్రారంభించి వారికి ఉపాధి కల్పించారని రంగారెడ్డి,మీడియాకు తెలిపారు.చింతూరు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి వెళ్లే ప్రజలకు త్రాగునీరు,కూర్చోవడానికి సౌకర్యాలు కల్పిస్తున్నామని వారన్నారు.మేము వ్యాపారాలు చేసుకుంటూ మా కుటుంబాలను పోషించుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

# విదేశీ విద్యాదీవెనను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

**- టీడీపీ ఆధ్వర్యంలో నిరసన, ఆర్డీఓకు వినతి**





మదనపల్లె, ఫిబ్రవరి 8, మనం న్యూస్ : విదేశీ విద్యా దీవెన పథకంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, కాపులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ఆరోపించారు.బుధవారం స్థానిక మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,మరియు జాతిపిత విగ్రహం వద్ద నినాదాలు చేసి వినతి పత్రం అందజేశారు.అనంతరం కార్యాలయం ఏఓకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు,ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు వీలుగా గత ప్రభుత్వాలు విదేశీ విద్య పథకాన్ని ప్రారంభించాయన్నారు.2013లో ప్రారంభమైన ఈ పథకం నిర్విఘ్నంగా కొనసాగుతూ వచ్చిందని,2014 నుండి 2019 సంవత్సరాల మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,కాపు వర్గాలకు చెందిన సుమారు 4,923 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 10 లక్షల రూపాయలు చొప్పున 364.98 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని వివరించారు.కాగా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ విద్య పథకాన్ని గత మూడున్నర సంవత్సరాలుగా నిలిపివేసి, 2018-19 విద్యా సంవత్సరంలో విదేశీ విద్య పథకం ద్వారా విదేశాల్లో చదువుకుంటున్న వారికి రెండో విడత సొమ్ము చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని రద్దు చేయలేదని, కొనసాగిస్తామని తొలి అసెంబ్లీ సమావేశాల్లో పేర్కొన్నప్పటికీ గత మూడున్నర సంవత్సరాల పాటు నిలిపివేశారన్నారు. తాజాగా విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరించిన, అసంబద్ధమైన, అడ్డగోలు నిబంధనలు విధించడంపై మండిపడ్డారు.బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ పేరును తొలగించి, ముఖ్యమంత్రి పేరు పెట్టుకోవడం ద్వారా రాజ్యాంగ నిర్మాతను అవమానించారన్నారు.క్యూఎస్ 200 ర్యాంకింగ్ కలిగిన వర్శిటీల్లో సీటు వచ్చిన వారికే పథకం అనడం దుర్మార్గమైన నిర్ణయని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి,అభివృద్ధిని అడ్డుకోవడం తగదని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విదేశీ విద్య పథకం అమలుకు విధించిన నిబంధనలను సరళీకరి ంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప,బెస్త సాధికార జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్,బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,ఒంటి కొండ వెంకటేష్,మహిళా నాయకురాలు విజయమ్మ, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్,బావజాన్, రామ్మూర్తి,గోపాల్,శ్రీరాములుతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ పోస్టును డిలీట్ చేయ్..
## నెటిజన్‌పై దినేశ్ కార్తీక్ సీరియస్?



న్యూఢిల్లీ: సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్‌గా ఉండే క్రికెటర్లలో దినేశ్ కార్తీక్ ఒకడు. ముఖ్యంగా గతేడాది ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో కీలక ప్లేయర్‌గా నిలిచాడు. ఫినిషర్‌గా పేరు తెచ్చుకుని టీమిండియాకు రీఎంట్రీ ఇచ్చాడు. టీ20 వరల్డ్ కప్ జట్టులోను ప్లేస్ దక్కించుకున్నాడు. కానీ అక్కడ కొన్ని మ్యాచ్‌లే ఆడినా తర్వాత మళ్లీ జట్టులో ప్లేస్ కోల్పోయాడు. ఈ క్రమంలోనే తాజాగా ట్విట్టర్‌లో తన అభిమానుల కోసం ఓ చాట్ సెషన్ ఏర్పాటు చేశాడు. ఇందులో భాగంగా ఫ్యాన్స్ అడిగిన చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పాడీ వెటరన్ వికెట్ కీపర్. అయితే ఈ సమయంలో ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు డీకే సమాధానం చెప్పలేకపోయాడు. ఆ ఫ్యాన్ చేసిన ట్వీట్‌ను వెంటనే డిలీట్ చేయాలని కోరా డు. అయితే ఇదంతా చాలా ఫన్నీ మూడ్‌లో జరిగినట్లు తెలుస్తోంది. ఇంతకీ ఏమైందంటే.. తనను అభిమానులు ఏమైనా అడగాలని అనుకుంటే వెంటనే అడగాలని డీకే చెప్పాడు. దీంతో చాలా మంది క్రికెట్ గురించి అతని విశ్లేషణలను అడిగాడు. వీరిలో ఒక అభిమాని మాత్రం డీకేను అవమానినంచాడు. 2019 వరల్డ్ కప్ సెమీఫైనల్లో న్యూజిల్యాండ్‌పై టీమిండియా ఓడిపోయింది. డీకే కూడా ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో చాలా ఇబ్బందిపడ్డాడు. మొత్తం 24 బంతులు ఎదుర్కొన్న డీకే కేవలం 6 పరుగులు మాత్రమే చేశాడు. మామూలు మ్యాచుల్లో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడితే ఏదో క్షమించేయొచ్చు కానీ.. వరల్డ్ కప్ సెమీఫైనల్లో ఇంత ఘోరంగా ఆడటం ఎలా సాధ్యమైందని సదరు అభిమాని అడిగాడు. ఈ విషయంపై ఏమైనా మాట్లాడాలని చెప్పాడు. అయితే ఇది చూసిన డీకే.. దీన్ని అంత సీరియస్‌గా తీసుకోలేదు. 'ముందు దీన్ని డిలీట్ చెయ్' అంటూ సరదాగా రియాక్ట్ అయ్యాడు. ప్రస్తుతం ఈ రెండు ట్వీట్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# బోర్డర్-గావస్కర్ ట్రోఫీ హీరోలు వీరే!

న్యూఢిల్లీ: భారత్, ఆసీస్ మధ్య ఎన్ని సిరీస్‌లు జరిగినా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రత్యేకతే వేరు. మిగతా సిరీస్‌లలో ఫలితం ఎలా ఉన్నా ఈ సిరీస్‌లో గెలవడాన్ని మాత్రంఇరు జట్లుప్రతిష్ఠాత్మకంగాతీసుకుంటాయి. స్పిన్నర్లు తమ మాయాజాలంతో బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తే.పేసర్లు బుల్లెట్ లాంటి బంతులు విసురుతూ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు చుక్కలు చూపిస్తారు. ఇక, కవ్వింపుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఏమాత్రం అవకాశం దొరికినా మాటల యుద్ధానికి దిగి ప్రత్యర్థి ని మానసికంగా దెబ్బతీస్తారు. ఇలా హోరాహోరీగా సాగే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ నేడు(గురువారం) ప్రారంభం కానుంది. నాగ్‌పూర్ వేదికగా తొలి టెస్టు జరగనుంది. మరి బీజీటీలో ఇప్పటివరకు ఉన్న రికార్డులపై ఓ లుక్కేద్దాం..

### ఆసీస్ ఒక్కసారే..

ఇరు దేశాలకు చెందిన దిగ్గజ క్రికెటర్లు సునీల్ గావస్కర్, అలెన్ బోర్డర్ పేరుతో ట్రోఫీని నిర్వహిస్తున్నారు. భారత్‌లో నిర్వహించిన మొదటి ట్రోఫీ (1996/97)ని టీమ్‌ఇండియా దక్కించుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక ట్రోఫీని ఇప్పటివరకు 15 సార్లు నిర్వహించగా.. భారత్ 9 సార్లు, ఆస్ట్రేలియా ఐదుసార్లు విజయం సాధించాయి. ఒకసారి (2003/04) డ్రా అయింది. చివరిగా నిర్వహించిన మూడు ట్రోఫీల్లోనూ టీమ్‌ఇండియానే గెలుపొందింది. భారత్‌లో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని 8 సార్లు నిర్వహించగా.. ఆసీస్ ఒక్కసారి మాత్రమే (2004/05) విజేతగా నిలిచింది.



### అత్యధిక పరుగులు చేసింది ఎవరంటే?

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ తరఫున సచిన్ అత్యధికంగా 3,262 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 16 అర్ధ శతకాలు ఉన్నాయి. భారత్‌పై ఆసీస్ తరఫున అత్యధికంగా రికీ పాంటింగ్ 2,555 పరుగులు సాధించాడు. 8 శతకాలు, 12 అర్ధ శతకాలు బాదాడు. ప్రస్తుతం క్రికెట్‌లో కొనసాగుతున్న వారిలో చూసుకుంటే భారత్ తరఫున 1,893 పరుగులతో ఛెతేశ్వర్ పుజారా, ఆసీస్ తరఫున స్టీవ్ స్మిత్ 1,742 పరుగులతో మొదటి స్థానంలో ఉన్నారు.

### అత్యధిక వ్యక్తిగత స్కోరు

ఈ సిరీస్‌లో భారత్‌పై అత్యధిక స్కోరు సాధించిన రికార్డు మైఖేల్ క్లార్క్ పేరిట ఉంది. 2012 జనవరిలో సిడ్నీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో మైఖేల్ క్లార్క్ 329 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక, భారత్ తరఫున చూసుకుంటే 2001లో ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో వీవీఎస్ లక్ష్మణ్ 281 పరుగులు చేశాడు.

### భజ్జీ ఫస్ట్.. కుంబ్లే సెకండ్

బీజీటీలో ఒక మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ చేసిన రికార్డు హర్భజన్ సింగ్ పేరిట ఉంది. 2001లో చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో (7/133), రెండో ఇన్నింగ్స్‌లో (8/84)తో ఆకట్టుకున్నాడు. హర్భజన్ 15 వికెట్లతో మొదటి స్థానంలో నిలిచాడు. ఇదే చెన్నై మైదానంలో 2004లో జరిగిన మ్యాచ్‌లో అనిల్ కుంబ్లే తొలి ఇన్నింగ్స్‌లో (7/48), రెండో ఇన్నింగ్స్‌లో (6/133) తన సత్తా చాటాడు. ఆసీస్ తరఫున ఆల్రౌండర్ స్టీవ్ ఒకీఫ్ (12/70).. 2017లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. ఒక ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేసిన రికార్డు ఆసీస్ స్పిన్నర్ నాథన్ లైయన్ పేరిట ఉంది. 2017 మార్చిలో బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో అతడు 22.2 ఓవర్లు బౌలింగ్ చేసి 50 పరుగులిచ్చి ఎనిమిది వికెట్లు పడగొట్టాడు.

### ఎక్కువ వికెట్లు పడగొట్టింది ఎవరంటే?

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మొదటి నుంచి స్పిన్నర్లదే హవా. గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ సిరీస్‌లో టీమ్‌ఇండియా తరఫున స్పిన్నర్ అనిల్ కుంబ్లే అత్యధికంగా 111 వికెట్లు పడగొట్టాడు. హర్భజన్ సింగ్ 95 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఆసీస్ తరఫున నాథన్ లైయన్ 94 వికెట్లతో తొలి స్థానంలో ఉన్నాడు. 53 వికెట్లతో బ్రెట్ లీ తర్వాతి స్థానంలో నిలిచాడు. మరి ఈ సిరీస్‌లో ఆసీస్, టీమ్‌ఇండియా క్రికెటర్లు ఎలాంటి మాయాజాలాన్ని ప్రదర్శిస్తారో చూడాలి మరి!

## అశ్విన్ కాళ్లు మొక్కా..
## స్మిత్‌ను 6 సార్లు ఔట్ చేశా: మహేశ్



న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా తీవ్రంగా శ్రమిస్తోంది. ముఖ్యంగా ఉపఖండంలోని స్పిన్ పిచ్‌లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక వాతావరణంలో సిద్ధమవుతోంది. ఆసీస్ ప్రధాన బ్యాటర్ స్టీవ్ స్మిత్ అయితే టీమిండియా స్పిన్నర్ రవి అశ్విన్ మిస్టరీ స్పిన్ నుంచి కాపాడుకునేందుకు అతడి బౌలింగ్ శైలిని పోలి ఉండే మహేశ్ పితియా బౌలింగ్స్‌లో నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. దీంతో ఈ అనామక క్రికెటర్ పేరు వారం రోజులుగా బాగా వినిపిస్తోంది. కేవలం రంజీ ట్రోఫీ మాత్రమే ఆడిన ఈ బరోడా క్రికెటర్ గురించి మాజీ క్రికెటర్లు కూడా మాట్లాడుతున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పుణ్యమా అని ఈ యువ స్పిన్నర్ దేశవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్నాడు. ఇక ఆస్ట్రేలియా జట్టుతో నాగ్‌పూర్ చేరిన మహేశ్ పితియా.. తన ఆరాధ్య దైవం అశ్విన్‌ను కలిశాడు. అశ్విన్‌తో జరిగిన సంభాషణను మీడియాతో పంచుకున్నాడు. ఈ రోజు నా ఆరాధ్య దైవం ఆశీర్వాదాలు తీసుకున్నా. నేనెప్పుడూ అతనిలా బౌలింగ్ చేయాలనుకుంటాను. నెట్స్‌లోకి అతను రాగానే కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నాను. అతను మాత్రం నన్ను హత్తుకున్నాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లకు ఏ బంతులు బౌలింగ్ చేశావని అడిగాడు. కోహ్లీ కూడా నన్ను చూసి నవ్వుతూ గుడ్ లక్ చెప్పాడు. ప్రాక్టీస్ క్యాంప్‌లో తొలి రోజు స్మిత్‌ను కనీసం ఆరు సార్లు ఔట్ చేసి ఉంటా. రంజీ ట్రోఫీతోనే నా కెరీర్ ప్రారంభించా. ప్రస్తుతం నా ఫోకస్ అంతా రెడ్ బాల్ క్రికెట్‌పైనే ఉంది. బరోడా జట్టులో నా స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలి. ఐపీఎల్ గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదు. నేను క్యారమ్ బాల్, దూస్రా ఏం వేయను. నా స్టాక్ బాల్ ఆఫ్ బ్రేక్, మరొకటి నేను సొంతంగా డెవలప్ చేసుకుంది. బ్యాక్ స్పిన్. దీన్ని నేను వైట్ బాల్ క్రికెట్‌లో ఉపయోగిస్తాను. ఆస్ట్రేలియాతో నెట్ బౌలర్‌గా పనిచేయడం అద్భుతంగా ఉంది. స్టీవ్ స్మిత్‌కు బౌలింగ్ చేయడమే నా పని. ప్రత్యేకంగా బంతులేయమని స్మిత్ నన్ను అడగలేదు. ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ నాథన్ లియోన్ నాకు విలువైన సలహాలు ఇచ్చాడు అని మహేశ్ తెలిపాడు.

## ఆటపై దృష్టి పెట్టండి.. పిచ్‌పై కాదు : ఆసీస్
## ఆరోపణలకు రోహిత్ గట్టి కౌంటర్



ఇంటర్నెట్ డెస్క్ : బోర్డర్-గావస్కర్ ట్రోఫీ( ఆౌటఛ్చీట- ఎఛ్చిటఃజ్చుట ఖీటౌ ఇజిఢ) ప్రారంభానికి ఒక్క రోజు ముందు తొలి టెస్టు(ఖ్చూ ఠిట ఖ్ఖి) జరిగే నాగ్పూర్ ప్పి ఆస్ట్రేలియా మాజీలు, అక్కడి మీడియా వర్గాలు ఆరోపణలు చేశాయి. పిచ్ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భారత్పై అక్కసు వెళ్లగక్కారు. ఈ ఆరోపణలపై టీమ్‌ఇండియా(ఖ్ట్చిఝ ఐఛీజ్చీ) కెప్టెన్ రోహిత్ శర్మ(ఖౌజిజ్ట్ ఖీజ్చ్రటఝ్చ) స్పందించాడు. ఆటపై దృష్టి పెట్టాలని.. ప్పి కాదంటూ ప్రత్యర్థికి కౌంటర్ ఇచ్చాడు. బుధవారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్లో రోహిత్ మాట్లాడుతూ.. 'ఆటపై దృష్టి పెట్టండి.. ప్పి కాదు. ఇక్కడ ఆడే 22 మంది ఆటగాళ్లు నాణ్యమైన ఆటగాళ్లే' అంటూ సమాధానమిచ్చాడు. ఇక పిచ్ గురించి మాట్లాడుతూ.. ఇది స్పిన్నర్లకు సహకరిస్తుందని.. ఈ పరిస్థితుల్లో స్ట్రైక్ రొటేట్ చేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నాడు. 'ప్రణాళికతో ఆడటం ఎంతో ముఖ్యం. ఒక్కొక్కరికి ఒక్కో పద్ధతి ఉంటుంది. కొందరు స్వీప్ షాట్లు ఆడటానికి ఇష్టపడతారు. కొందరు బౌల్ప నుంచి కొట్టడానికి ప్రయత్నిస్తారు. స్ట్రైక్ రొటేట్ చేయడం అవసరం. కొన్నిసార్లు ఎదురు దాడి చేయాలి' అని రోహిత్ వివరించాడు.ఇక ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ..'ఇదొక ఛాలెంజింగ్ సిరీస్. ఈ సిరీస్‌ను మేం గెలవాలనుకుంటున్నాం. సన్నద్ధతే కీలకం. మనం బాగా సిద్ధమైతే.. అందుకు తగ్గ ఫలితాలను పొందొచ్చు' అని హిట్మ్యాన్ పేర్కొన్నాడు.

## గిల్, కుల్దీప్‌కు దక్కని చోటు
### తొలి టెస్టు కోసం దినేశ్ కార్తిక్ ప్లేయింగ్ 11 ఇదే!..



న్యూఢిల్లీ: బోర్డర్ గావస్కర్- ట్రోఫీ ప్రారంభానికి సమయం దగ్గరప డింది. ఫిబ్రవరి 9 నుంచే నాగ్‌పూర్ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో విజయం సాధించి సగర్వంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కి దూసుకెళ్లాలని భారత్, ఆసీస్ భావిస్తున్నాయి. దీంతో ఈ ట్రోఫీపై ఇటు ఆటగాళ్లలో, అటు అభిమానుల్లోనూ ఆసక్తి మరింత పెరుగుతోంది. సిరీస్‌లో స్పిన్నర్లు ప్రధాన పాత్ర పోషిస్తారని క్రికెట్ పండితులు అంచనా వేస్తున్నారు. దీంతో భారత జట్టు కూర్పు ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే కొంతమంది మాజీ క్రికెటర్లు తొలి టెస్టు కోసం తమ తుది జట్టుని ప్రకటిస్తున్నారు. టీమ్‌ఇండియా వెటరన్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ తన ప్లేయింగ్ 9ని వెల్లడించాడు. రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్‌లను డీకే ఓపెనర్లుగా ఎంచుకోగా.. మూడు, నాలుగు స్థానాలకు పుజారా, కోహ్లీలను ఎంపిక చేశాడు. ఐదో స్థానంలో శుభ్మన్ గిల్‌కు బదులుగా సూర్యకుమార్ యాదవ్‌ని తీసుకున్నాడు. ఆరో బ్యాటర్‌గా ఇషాన్ కిషన్‌కు బదులు కేఎస్ భరత్ వైపు మొగ్గుచూపాడు. పిచ్ స్పిన్ అనుకూలంగా ఉంటుందని భావించి ముగ్గురు స్పిన్నర్లకు తన తుది జట్టులో అవకాశం కల్పించాడు డీకే. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, రవిచంద్రన్ అశ్విన్‌లను ఎంచుకుని కుల్దీప్ యాదవ్‌ని పక్కన పెట్టాడు. మహమ్మద్ సిరాజ్, షమిలను పేసర్లుగా తీసుకున్నాడు.


**తొలి టెస్టుకు డీకే టీమ్ ఇదే..:**

రోహిత్ శర్మ, పుజారా, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, కేఎస్ భరత్, అశ్విన్, అక్షర్ పటేల్, షమి, సిరాజ్. భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా కూడా తన తుది జట్టుని ప్రకటించాడు.

**ఆకాశ్ చోప్రా ప్లేయింగ్ 11:**


రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, ఛెతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లీ, శుభ్మన్ గిల్/సూర్యకుమార్ యాదవ్, కేఎస్ భరత్/ఇషాన్ కిషన్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్/కుల్దీప్ యాదవ్, షమి, సిరాజ్.

## నాగ్‌పూర్ పిచ్‌పై ఆసీస్ అక్కసు..
## భారత్‌కు అనుకూలమంటూ ఆరోపణలు



న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ నేపథ్యంలో ఆస్ట్రేలియా, భారత్ జట్ల ఆటగాళ్ల మధ్య కవ్వింపులు, మాటల యుద్ధాలు సహజమే. ఈ సిరీస్‌లో తొలి టెస్టు గురువారం నుంచి ప్రారంభం కానుండగా.. ఒక్కరోజు ముందు ఇక్కడి పిచ్‌లపై ఆస్ట్రేలియా టీమ్ నిపుణులు, ఆ జట్టు సభ్యుడు తమ అక్కసు వెళ్లగక్కారు. తొలి మ్యాచ్ జరిగే నాగ్‌పూర్ పిచ్‌ను ఆతిథ్య జట్టు తమకు అనుకూలంగా మార్చుకుంటోందని ఆరోపించారు.మంగళవారం పిచ్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో కనిపించాయి. పిచ్ డ్రైగా ఉందని.. లెఫ్టార్మ్ స్పిన్నర్లకు ఎక్కువ సహకరించే అవకాశం ఉందని స్టీవ్ స్మిత్ పేర్కొన్నాడు. నాగ్‌పూర్ పిచ్ ఆస్ట్రేలియా లెఫ్ట్ హ్యాండర్లకు పరీక్షగా నిలుస్తుందని పలువురు సోషల్ మీడియాలో విశ్లేషిస్తున్నారు. ఇలాంటి పిచ్‌ల విషయంలో ఐసీసీ జోక్యం చేసుకోవాలని పలువురు ఆసీస్ మాజీలు కోరారు. నాగ్‌పూర్ పిచ్‌పై వస్తున్న ఆరోపణలపై ఆసీస్ మాజీ ఆల్రౌండర్ సైమన్ ఓడానెల్ స్పందిస్తూ.. ''ఈ పిచ్ విషయంలో ఏదైనా సరైనది కాదని భావిస్తే.. ఐసీసీ జోక్యం చేసుకొని పరిశీలించాలి'' అని అన్నాడు. అయితే, భారత్‌లో ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ జరిగిన ప్రతిసారీ ఆతిథ్య జట్టుపై ఇలాంటి ఆరోపణలు చేయడం సహజమేనని పలువురు పేర్కొంటున్నారు. ఈ మేరకు భారత్ మాజీలు కూడా ఇటీవల కొన్ని కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## వ్యాలెంటైన్స్ డేకి 'హార్ట్ బ్రేక్'ని ఎంజాయ్ చేద్దాం:నాని





ప్రతి వ్యాలెంటైన్స్ డేకి ప్రేమని సెలబ్రేట్ చేసుకుంటాం, ఈసారి మాత్రం హార్ట్ బ్రేక్‌ని సెలబ్రేట్ చేసుకుందాం అంటున్నాడు నాని. తన మొదటి పాన్ ఇండియా సినిమా 'దసరా' గురించి అప్డేట్ ఇస్తూ, ఈ మూవీలోని సెకండ్ సాంగ్‌ని వ్యాలెంటైన్స్ డే రోజున రిలీజ్ చెయ్యబోతున్నాం అని నాని అనౌన్స్ చేశాడు. లవ్ సాంగ్ కాకుండా హార్ట్ బ్రేక్ సాంగ్‌ని నాని రిలీజ్ చేయ్యనున్నాడు. ఈ సాంగ్ ఏంటి? ఎలా ఉండబోతుంది? అనే డీటైల్స్ నేడు సాయంత్రం 4:05 నిమిషాలకి బయటకి రానున్నాయి. నాని సినిమాలో హార్ట్ బ్రేక్ సాంగ్స్ కూడా చాలా ఎంజాయ్ చేసేలా ఉంటాయి. నిన్ను కోరి సినిమాలో 'ఉమా గాడి లైఫ్' అనే సాంగ్ బ్రేక్ ఏంథమ్‌గా మిగిలిపోయింది. ఇప్పుడు దసరా మూవీ నుంచి వచ్చే సాంగ్ కూడా అదే రేంజులో ఉంటుందేమో చూడాలి. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న దసరా మూవీకి సంతోష్ నారాయణ్ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ ఆల్బమ్ నుంచి 'దోస్తాన్' సాంగ్ బయటకి వచ్చి సూపర్ హిట్ అయ్యింది. రీసెంట్‌గా దసరా టీజర్ కూడా రిలీజ్ అయ్యి, పాన్ ఇండియాని షేక్ చేసింది. సౌత్ నుంచి మరో భారీ సినిమా రాబోతుందని నార్త్ వాళ్లు కూడా ఫీల్ అయ్యే రేంజ్‌లో దసరా టీజర్ బయటకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న హైప్‌ని ఇలానే మెయింటైన్ చేస్తూ పోతే నాని 'దసరా' సినిమాతో పాన్ ఇండియా హిట్ కొట్టడం గ్యారెంటీ.

## కొరటాల ఆ రికార్డును బద్దలు కొడతాడా..?



ఇండస్ట్రీలో హిట్లు.. ఫ్లాపులు అనేవి ఎప్పుడు ఎవరికి వస్తాయో చెప్పడం కష్టం. హిట్ వస్తే హీరో ఖాతాలో.. ఫ్లాప్ వస్తే డైరెక్టర్ ఖాతాలో పడుతుంది అన్న విషయం అందరికి తెల్సిందే. ఒక హిట్ వస్తే వరుస సినిమాలు ఎలా వస్తాయో.. ఒక ఫ్లాప్ వస్తే వచ్చిన సినిమాలు కూడా వెనక్కి వెళ్లిపోతాయి. అయితే ఇండస్ట్రీలో డైరెక్టర్ కొరటాల శివ అనుభవిస్తున్న నరకం మాత్రం వేరే లెవల్ అని చెప్పొచ్చు. అసలు పరాజయం ఎరుగని దర్శకుడిగా కొనసాగుతున్న అతడి కెరీర్ లో బిగ్గెస్ట్ పరాజయం ఆచార్య. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడానికి కారణాలు ఏవైనా అయ్యి ఉండొచ్చు.. పాపం నింద మాత్రం డైరెక్టర్ అకౌంట్లోనే పడింది. ఎన్ని అవమానాలు, విమర్శలు.. ప్రతి ఈవెంట్ లోనూ కొరటాల పేరు డైరెక్ట్ గానో, ఇన్ డైరెక్ట్ గానో వినిపిస్తూ ఉండేది. దీనివలన కొరటాల హిట్ సినిమాలను ఎవరు గుర్తుకు తెచ్చుకోలేదు.. పైకి కనిపించే ఫ్లాప్ ఆచార్య మాత్రమే అందరి కంటికి కనిపించింది. ఇప్పుడిప్పుడే కొరటాల ఆ ఫ్లాప్ నుంచి బయటికి వచ్చి మరో సినిమాపై దృష్టి పెడుతున్నాడు. ఆ సినిమానే ఎన్టీఆర్ 30. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. ఎన్టీఆర్ తోనే వచ్చింది చిక్కు. ఎన్టీఆర్ తో కొరటాల సినిమా చేయటం రిస్క్ కాదు.. రాజమౌళి తరువాత సినిమాను కొరటాల ఒప్పుకొని కొరటాల రిస్క్ చేస్తున్నాడు అనేది అభిమానుల మాట. రాజమౌళితో సినిమా చేసాక ప్రతి హీరోకు ఒక ఫ్లాప్ గ్యారెంటీ. ఆర్ఆర్ఆర్ సినిమాతో ఎన్టీఆర్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. నార్మల్ హీరోగా ఉన్నప్పుడు అయినా రాజమౌళి తరువాత హిట్ అందుకున్న డైరెక్టర్ లేరు. ఆ రికార్డ్ ను కొరటాల బద్దలు కొడతాడా..? లేక ఈయన కూడా ఆ డైరెక్టర్ల లిస్ట్ లో చేరిపోతాడా..? అనేది తెలియాలి. నిజం చెప్పాలంటే.. ఇప్పటికే ఆచార్యతో అవమానాలు అందుకున్న కొరటాలకు ఎన్టీఆర్ 30 కనుక నెగెటివ్ టాక్ తెచ్చుకుంది అంటే మరో అవమానంతప్పదు. అభిమానులు ఆయనను ఏకిపారేస్తారు. ప్రతి విషయంలోనూ కొరటాల ఆచితూచి అడుగులు వేస్తున్నాడట. మరి ఈ సినిమాతో కొరటాల మళ్లీ ఫామ్ లోకి వస్తాడో లేదో చూడాలి.

## నాపై కోడిగుడ్లు విసిరారు: చిరంజీవి



నటుడిగా తాను ప్రశంసలే కాదు.. విమర్శలను సైతం ఎదుర్కొన్నట్లు చెప్పారు మెగాస్టార్ చిరంజీవి. గతంలో తాను జగిత్యాలకు వెళ్లగా.. అక్కడ అభిమానులు తనపై పూలవర్షం కురిపించారని.. అదే సమయంలో కొంతమంది కోడిగుడ్లు కూడా విసిరారని ఆయన తెలిపారు. స్మిత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న 'నిజం విత్ స్మిత' కార్యక్రమంలో పాల్గొన్న చిరుని.. ''స్టార్‌డమ్‌ను సొంతం చేసుకునే క్రమంలో మీకు ఎదురైన అవమానాలు, అనుమానాలు ఏమిటి?'' అని ప్రశ్నించగా ఆయన ఈ విధంగా వివరించారు. అంతేకాకుండా తన కెరీర్ ఎలా మొదలైంది? తన ఫస్ట్ క్రష్ ఎవరు? ప్రస్తుతం సినీ పరిశ్రమ ఎలా ఉంది? ఇలాంటి ఎన్నో ఆసక్తికర విషయాల గురించి చిరు ఈ షోలో మాట్లాడారు. చిరంజీవి అతిథిగా 'నిజం' తొలి ఎపిసోడ్ ఫిబ్రవరి 10 నుంచి సోనీలివ్‌లో ప్రసారం కానుంది.

మనం సినిమా

manamcinema

## నేను కేవలం నటుడిని మాత్రమే...



హీరోగానే కాకుండా విలన్‌గానూ నటిస్తూ దక్షిణాదిలో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నాడు విజయ్ సేతుపతి. ప్రస్తుతం తెలుగు, తమిళంతోపాటు హిందీలోనూ ప్రాజెక్టులు చేస్తున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అతడిని పాన్‌ఇండియా స్టార్‌గా అభివర్ణించగా.. తనని అలా పిలవడంపై అసహనానికి గురయ్యాడు. ''నన్ను పాన్ ఇండియా నటుడని పిలవొద్దు. నేను కేవలం నటుడిని మాత్రమే. పాన్ ఇండియా స్టేట్మెంట్తో కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. కొన్నిసార్లు ఆ మాట ఒత్తిడికి కూడా గురి చేస్తుంది. మరోసారి చెబుతున్నా.. నేను కేవలం నటుడిని మాత్రమే.. దానికి ఎలాంటి లేబుల్ వేయొద్దు. అన్ని భాషల్లో సినిమాలు చేయాలని ఉంది. బెంగాలీ, గుజరాత్.. ఇలా ఎక్కడ అవకాశం వచ్చినా నటిస్తా'' అని విజయ్ సేతుపతి అన్నారు.'సుందర్ పాండియన్', 'పిజ్జా', '96'తో విజయ్ సేతుపతి తెలుగువారికీ చేరువయ్యాడు. 'సైరా', 'ఉప్పెన', 'మాస్టర్', 'విక్రమ్' వంటి చిత్రాలతో మంచి పేరు సొంతం చేసుకున్నాడు. ఇటీవల విడుదలైన 'మైఖేల్'లో విజయ్ కీలకపాత్ర పోషించాడు. ప్రస్తుతం బాలీవుడ్‌లో 'మేరీ క్రిస్మస్'లో నటిస్తున్నాడు.

## మిమ్మల్ని చూస్తుంటే
## చాలా గర్వంగా ఉంది : రష్మిక



'కలర్ ఫోటో' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సుహాస్.. 'రైటర్ పద్మభూషణ్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకు న్నాడు. చిన్న సినిమాగా విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సందేశాత్మక చిత్రంగా రూపొందిన ఈ చిత్రం ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకర్షిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై సినీప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ లిస్టులో నేషనల్ క్రష్ రష్మిక, మాస్ మహారాజ్ రవితేజ చేరారు. తాజాగా ఈ సినిమా చూసిన రష్మిక తనకు సినిమా ఎంతో నచ్చిందని తెలిపింది. అందమైన చిత్రాన్ని తీశారంటూ పొడగ్తల వర్షం కురిపించింది. ''మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇంత భారీ విజయాన్ని సాధించినందుకు మీ అందరికీ అభినందనలు. అందరూ చూడాల్సిన సినిమా ఇది. ముఖ్యంగా మహిళ లు ఈ సినిమాను కచ్చితంగా చూడాలి'' అని రష్మిక తెలిపింది. ఇక రవితేజ కూడా ఈ చిత్రాన్ని కొనియాడారు. సుహాస్ నటన అద్భుతంగా ఉందని.. సినిమా చూసినంతసేపు ఎంజాయ్ చేశానన్నారు. క్లైమాక్స్ హృదయానికి హత్తుకునేలా ఉందన్నారు. అందరూ ఈ సినిమా చూడాలని ఆయన కోరారు. హీరో నవీన్ పోలిశెట్టి కూడా ఈ సి నిమాపై తన రివ్యూ తెలియజేశాడు. 'రైటర్ పద్మభూషణ్' సినిమాకు వచ్చిన స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. కుటుంబసభ్యులతో కలిసి చూసే సినిమా అని అన్నారు.

## హైదరాబాద్‌లో 'భోళా శంకర్' సాంగ్ షూటింగ్




మెగాస్టార్ చిరంజీవి మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భోళా శంకర్'. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా తాజా షెడ్యూల్ ఈ రోజు ప్రారంభమైంది. హైదరాబాద్‌లో కోల్‌కతా బ్యాక్‌డ్రాప్ సెట్‌లో చిరంజీవితో పాటు 200 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్న ఓ సాంగ్ షూట్ జరుగుతోంది. ఈ పాటను భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తుండగా, మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. చిరంజీవి చెల్లెలుగా నటిస్తున్న కీర్తి సురేష్ కూడా ఈ షెడ్యూల్లో జాయిన్ అయ్యారు. చిరంజీవిని మాస్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్న ఈ మూవీలో డాజ్లింగ్ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దీనికి డడ్లీ డీవోపీగా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా ఉన్నారు. ఈ చిత్రానికి కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను రఘుబాబు, రావు రమేష్, మురళీ శర్మ, రవిశంకర్, 'వెన్నెల' కిషోర్, తులసి, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్ శీను తదితరులు పోషిస్తున్నారు.

## శివరాత్రి కానుకగా 'ఊ అంటావా మావ! ఉఊ అంటావా మావ!!'



యశ్వంత్, రాకింగ్ రాకేష్, అనన్య, హిందోలా చక్రవర్తి, పూజ, సిమ్రాన్ కీలక పాత్రధారులు పోషించిన సినిమా 'ఊ అంటావా మావ! ఉఊ అంటావా మావ!!'. సీనియర్ డైరెక్టర్ రేలంగి నరసింహారావు నిర్దేశకత్వంలో ఈ చిత్రాన్ని తుమ్మల ప్రసన్న కుమార్ నిర్మించారు. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొన్న ఈ చిత్రాన్ని మహా శివరాత్రి కానుకగా ఈ నెల 18న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఫిల్మ్‌చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ ఇప్పటి వరకూ రాని కామెడీ, హారర్ థ్రిల్లర్ ఇది. మామూలుగా అయితే నేను ఏ కథ అనుకున్నా దాసరి నారాయణరావు సలహా తీసుకునేవాణ్ణి. ఆయన లేకపోవడంతో తమ్మారెడ్డి భరద్వాజను అప్రోచ్ అయ్యాను. ఆయన సెలక్షన్ మీద నాకు మంచి నమ్మకం. ఆయన సలహాలతో పాటు దర్శకుడు అజయ్, చదలవాడ శ్రీనివాసరావు సూచనలు కూడా తీసుకుని ఈ సినిమా చేశాం. ఫైనల్‌గా ప్రసన్నకుమార్ అనుకున్నట్లు కథ కుదిరింది. మంచి సినిమా అవుతుందనే నమ్మకం ఉంది అని అన్నారు.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రేలంగి నరసింహారావు ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీశారు. ఇది ఆయన చేస్తున్న 76వ చిత్రం. చక్కని కథతో తెరకెక్కించారు. మా టీమ్ అంతా డబ్బు కోసం కాకుండా 'ఇది మన సినిమా' అనే భావనతో పని చేశారు. కాశ్మీర్, హైదరాబాద్ ప్రాంతాల్లో అందమైన లొకేషన్లలో చిత్రీకరణ జరిపాం. అవుట్పుట్ అద్భుతంగా వచ్చింది. పాటలు చక్కగా కుదిరాయి. ఇందులో కామెడీ, హారర్ సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. చాలామందికి సినిమా చూపించాం. అందరికీ బాగా నచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, రాకింగ్ రాకేష్, అనన్య, హిందోలా చక్రవర్తి, రఘు కుంచె, సురేశ్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనా రాయణ, కాదంబరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.